RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in


Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS



We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 24 జూన్ 2026 బుధవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:22 | సంచిక:22

## కేంద్రమంత్రులతో సీఎం రేవంత్ చర్చలు విజయవంతం



న్యూఢిల్లీ హైదరాబాద్ మెట్రో రెలు స్వాధీనం.. ఫేజ్-2 విస్తరణపై కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రి గారు జరిపిన చర్చలు ఫలప్రదమయ్యాయి. హైదరాబాద్ మెట్రో ఫేజ్-ఎ స్వాధీనం, ఫేజ్-2 విస్తరణపై ఉన్న ఆటంకాలను తొలగించేందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులతో వరుసగా రెండు రోజులపాటు చర్చలు విజయవంతమయ్యాయి.

మొదట సోమవారం రాత్రి రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తో సుదీర్ఘంగా చర్చించారు. ఈరోజు ఉదయం కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ గతో, కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, కిషన్ రెడ్డి , ముఖ్యమంత్రిశ్రీ రేవంత్ రెడ్డి ఖట్టర్ నివాసంలో ఈ అంశంపై చర్చించారు.



ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రో ఫేజ్- ఎ వాల్యుయేషన్, స్వాధీనానికి అవసరమైన రుణ సేకరణ, రుణ సంస్థ ఎంపిక, మెట్రో ఫేజ్-ఎఎ విస్తరణ, నిర్మాణ వ్యయం, అందుకు అవసరమైన రుణ సేకరణ తదితర అంశాలను అధ్యయనం చేసేందుకు కన్సల్టెంట్ను నియమించాలని కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రి సమావేశంలో ఏకాభిప్రాయానికి వచ్చారు. కన్సల్టెంట్ అధ్యయనం సమయంలో సమన్వయానికి ప్రతినిధులుగా కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక అధికారి, రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి (ఓండజఆ) శాఖ ప్రత్యేక కార్యదర్శి ఉండాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ అధికారులు ఇద్దరు సమన్వయం చేసుకుంటూ ఈ ప్రక్రియ వేగంగా ముందుకు సాగేందుకు కృషి చేస్తారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో




**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 23 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (యస్ ఐ ర్ ) పై సంగుపేట,చౌరస్తాలోని లక్ష్మీదేవి గార్డెన్ లో నిర్వహించిన,అందోల్ నియోజక వర్గ బూత్ లెవెల్ ఏజెంట్స్ (బి ఏల్ ఏ ) లతో అవగాహన, శిక్షణ శిబిరం లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ సెక్రటరీ సచిన్ సావంత్, రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,లు పాల్గొన్నారు.ఈ సమావేశం లో (యస్ ఐ ర్ )పై మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ ( బి ఏల్ ఏ) లకు పలు సూచనలు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటర్ గా నమోదు చేయాలన్నారు. ఓటర్ల జాబితా లో తప్పుల సవరణ కు కృషి చేయాలన్నారు. ఓటర్ తన ఓటు హక్కు ను





కలిగి ఉండేలా చైతన్యాన్నిపెంపొందించాలన్నారు. (యస్ ఐ ర్ )పై ప్రజా ప్రతినిధులు, ప్రతి ఒక్క బూత్ లెవెల్ ఏజెంట్స్ అవగాహన కలిగి ఉండాలన్నారు. (సార్ )యొక్క ముఖ్య ఉద్దేశం పై అవగాహన కల్పించారు,ఈ సమావేశం లో ఎంపీ సురేష్ షెట్కర్, ఎమ్మెల్యే డా.సంజీవ రెడ్డి. డీసీసీ ప్రిసిడెంట్. ం+శ్రీశ్రీజ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, కాటా శ్రీనివాస్ గౌడ్ . ముఖ్య నాయకులు తపాల్గొన్నారు

## కేంద్ర మంత్రులను కలిసిన తుమ్మల, ఉత్తమ్

**- తెలంగాణ రైతాంగ ప్రయోజనాల కోసం కేంద్రానికి వినతులు**

**- ఆయిల్ పామ్ రైతులకు రక్షణ కల్పించాలి.. దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలి**

**- తెలంగాణకు తక్షణమే డీఏపీ, యూరియా సరఫరా చేయాలి**

**- పప్పుధాన్యాలు, నూనెగింజల కొనుగోలుపై 25 శాతం పరిమితి ఎత్తివేయాలి**

**- మొక్కజొన్న, జొన్నలను కేంద్రం MSPపై కొనుగోలు చేయాలి**

న్యూఢిల్లీః- తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు, నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలోని బృందం మంగళవారం న్యూఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన కీలక ప్రాజెక్టులు, రైతాంగ ప్రయోజనాలకు సంబంధించిన పలు అంశాలపై కేంద్ర ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించారు.



ఈ సందర్భంగా కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలంగాణలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ, రైతుల ప్రయోజనాల పరిరక్షణ, దేశీయ వంటనూనెల ఉత్పత్తి పెంపుపై విస్తృతంగా చర్చించారు.

మిగతా 4 లో

## లక్నో కోచింగ్ సెంటర్ అగ్నిప్రమాదంపై గవర్నర్ తీవ్ర దిగ్భ్రాంతి



హైదరాబాద్, జూన్ 23, 2026: లక్నోలోని ఒక కోచింగ్ సెంటర్లో జరిగిన విషాదకర అగ్నిప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడం పట్ల తెలంగాణ గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా గారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

ఈ ఘటన అత్యంత బాధాకరమైనదని పేర్కొంటూ, మృతుల కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

ఈ ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన గవర్నర్, బాధిత కుటుంబాలకు ఈ అపార నష్టాన్ని తట్టుకునే ధైర్యం, మనోబలం కలగాలని ప్రార్థించారు.

## పద్మశ్రీ పురస్కారాలు అందుకున్న రాజేంద్రప్రసాద్, మురళీమోహన్

**రాష్ట్రపతి భవన్ వేదికగా అట్టహాసంగా పద్మ పురస్కారాల ప్రదానం**

**రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పురస్కారాలు అందుకున్న రాజేంద్రప్రసాద్, మురళీమోహన్**

**కార్యక్రమానికి హాజరైన మోదీ, అమిత్ షా**

మన తెలుగు చలనచిత్ర పరిశ్రమకు జాతీయ స్థాయిలో మరోసారి గర్వించదగ్గ గౌరవం దక్కింది. దేశ రాజధాని ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ వేదికగా పద్మ పురస్కారాల రెండో విడత ప్రదానోత్సవ కార్యక్రమం ఈరోజు అత్యంత వైభవంగా జరిగింది. వివిధ రంగాల్లో దేశానికి విశేష సేవలు అందించిన ప్రముఖులకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ అత్యున్నత పౌర పురస్కారాలను అందజేశారు. ఈ విడతలో మొత్తం 47 మందికి పద్మశ్రీ అవార్డులు ప్రదానం చేయగా.. అందులో మన టాలీవుడ్ లెజెండ్స్ ఉండటం విశేషం.



నాలుగు దశాబ్దాలుగా వందలాది చిత్రాల్లో వైవిధ్యమైన నటనతో, హాస్యంతో కోట్లాది మంది తెలుగు ప్రేక్షకులను అలరించిన 'నటకిరీటి' రాజేంద్రప్రసాద్.. కళారంగానికి చేసిన అసమాన సేవలకు గుర్తింపుగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మశ్రీ పురస్కారాన్ని స్వీకరించారు.



నటుడిగా, నిర్మాతగా 'జయభేరి' బ్యానర్పై అద్భుతమైన చిత్రాలు నిర్మించడమే కాకుండా, 'మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్' అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన సీనియర్ నటుడు మురళీమోహన్ కూడా రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ప్రధానమంత్రి మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షాతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# డ్రగ్ ఫ్రీ తెలంగాణ నిర్మాణానికి అందరూ భాగస్వాములు కావాలి

ప్రజాబలం

24 జూన్ 2026 బుధవారం

## ఒకప్పుడు ప్రపంచ ఆర్థిక శక్తి..
## 10 ఏళ్లలో ఏడుగురు ప్రధానులు

ఒకప్పుడు ప్రపంచాన్ని పాలించిన దేశం. పారిశ్రామిక విప్లవానికి పుట్టినిల్లు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు కేంద్ర బిందువు. అలాంటి బ్రిటన్ (యూకే) నేడు తీవ్రమైన ఆర్థిక, సామాజిక సంక్షోభాలను ఎదుర్కొంటోంది. ప్రపంచంలో అత్యంత అభివృద్ధి చెందిన దేశాల్లో ఒకటిగా పేరున్న యునైటెడ్ కింగ్‌డమ్ ప్రస్తుతం వృద్ధి మందగమనం, అధిక రుణభారం, జీవన వ్యయాల పెరుగుదల, ఆరోగ్య వ్యవస్థ ఒత్తిడి, వలసల సమస్యలు, ఉత్పాదకత తగ్గుదల వంటి అనేక సవాళ్లతో పోరాడుతోంది.ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కీలక స్థానాన్ని కలిగి ఉన్న దేశం ఈ పరిస్థితికి ఎలా చేరుకుంది? ఈ ప్రశ్నకు సమాధానం గత కొన్ని దశాబ్దాల విధాన నిర్ణయాలు, రాజకీయ పరిణామాలు, ప్రపంచీకరణ ప్రభావాలు ఇంకా నిర్మాణాత్మక బలహీనతల్లో దాగి ఉంది.బ్రిటన్ రాజకీయాల్లో గత దశాబ్ద కాలంగా కొనసాగుతున్న తీవ్ర అస్థిరత మరోసారి ప్రపంచవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. బ్రిటన్ తాజా ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ తన పూర్తి పదవీ కాలాన్ని పూర్తి చేయకుండానే అనూహ్యంగా రాజీనామా చేశారు. దీంతో గత 10 ఏళ్ల వ్యవధిలోనే బ్రిటన్ ఏకంగా ఆరుగురు ప్రధాన మంత్రులను మార్చినట్లయింది. ఒకప్పుడు ప్రపంచాన్ని శాసించిన ఒక అగ్రదేశంలో ఈ స్థాయి రాజకీయ సంక్షోభం తలెత్తడం ప్రజాస్వామ్య వ్యవస్థల స్థిరత్వంపై సరికొత్త చర్చకు దారితీస్తోంది.బ్రిటన్ రాజకీయాల చరిత్రను గమనిస్తే.. 2016 లో జరిగిన బ్రెక్సిట్ రెఫరెండం తర్వాత అక్కడ స్థిరమైన ప్రభుత్వం అనేది లేకుండా మారింది. నాటి ప్రధాని డేవిడ్ కామెరూన్ రాజీనామా తర్వాత తెరిసా మే, ఆపై బోరిస్ జాన్సన్, కేవలం 45 రోజులు మాత్రమే పదవిలో ఉన్న లిజ్ ట్రస్, ఆ తర్వాత భారత సంతతికి చెందిన రిషి సునక్.. ఇలా ఒకరి తర్వాత ఒకరు పదవుల నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. ఇటీవలే లేబర్ పార్టీని భారీ విజయంతో అధికారంలోకి తెచ్చిన కీర్ స్టార్మర్ సైతం దేశంలోని ఆర్థిక సవాళ్లు, అంతర్గత రాజకీయ ఒత్తిళ్ల కారణంగా ఐదేళ్ల పూర్తి టర్మ్ ముగియకుండానే తప్పుకోవడంతో బ్రిటన్ పతనావస్థకు ఈ సంక్షోభం అద్దం పడుతోంది.సరిగ్గా ఇదే 10 ఏళ్ల కాలంలో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశం సాధించిన రాజకీయ స్థిరత్వాన్ని ఇక్కడి పరిణామాలతో పోల్చి చూపిస్తున్నారు. లండన్ వీధుల్లో ప్రధానుల మార్పిడి ఒక ప్రహసనంగా మారిన తరుణంలో.. భారత్‌లో మాత్రం ఇదే దశాబ్ద కాలంలో కేవలం ఒకే ఒక్క ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో స్థిరమైన పరిపాలన సాగుతోంది. ఈ రాజకీయ స్థిరత్వమే అంతర్జాతీయంగా భారతదేశ ఆర్థిక వృద్ధికి, దౌత్యపరమైన విజయాలకు ప్రధాన ఇంధనంగా మారిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.ఒకవైపు బ్రిటన్ వంటి సంప్రదాయ ప్రజాస్వామ్య దేశాలు నాయకత్వ మార్పులతో, విధానపరమైన అస్థిరతతో కొట్టుమిట్టాడుతుంటే.. భారతదేశం వరుసగా మూడోసారి ఒకే నాయకత్వాన్ని ఎన్నుకుని స్థిరమైన విధానాలతో ముందుకు సాగుతోంది. కీర్ స్టార్మర్ రాజీనామాతో బ్రిటన్ తదుపరి ప్రధాని ఎవరనే ఉత్కంఠ నెలకొనగా.. గ్లోబల్ ఇన్వెస్టర్లు మాత్రం స్థిరత్వానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన భారత్ వైపు మొగ్గు చూపే అవకాశాలు ఉన్నాయి.20వ శతాబ్దం మధ్య వరకు బ్రిటన్ తయారీ రంగంలో అగ్రగామిగా ఉండేది. అయితే కాలక్రమేణా భారీ పరిశ్రమలు క్షీణించాయి. దేశ ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా ఫైనాన్స్, బ్యాంకింగ్, సేవల రంగాలపై ఆధారపడిపోయింది.ప్రత్యేకించి లండన్ నగరం ప్రపంచ ఆర్థిక కేంద్రంగా ఎదిగింది. కానీ ఈ మార్పు దేశంలోని మిగతా ప్రాంతాలకు సమాన అభివృద్ధిని తీసుకురాలేకపోయింది. ఫలితంగా లండన్ అభివృద్ధి చెందుతుండగా, ఇతర ప్రాంతాలు వెనుకబడ్డాయి.రెండో ప్రపంచ యుద్ధం తర్వాత పరిస్థితులు మారడం ప్రారంభమయ్యాయి. అమెరికా ఆ తరువాత చైనా వంటి దేశాలు ఆర్థికంగా బలపడటంతో బ్రిటన్ తన ఆధిపత్యాన్ని క్రమంగా కోల్పోయింది. అయినప్పటికీ, ఆర్థిక సేవలు, బ్యాంకింగ్ రంగం, విద్య, సాంకేతికత వంటి రంగాల ద్వారా ప్రపంచంలో ప్రాధాన్య స్థానాన్ని కొనసాగించింది.బ్రిటన్ ఎదుర్కొంటున్న ప్రస్తుత సంక్షోభానికి ప్రధాన కారణం ఉత్పాదక రంగం బలహీనపడటం. గత మూడు దశాబ్దాలుగా తయారీ పరిశ్రమల ప్రాధాన్యం తగ్గిపోయింది. పరిశ్రమలు తక్కువ ఖర్చుతో ఉత్పత్తి చేయగల దేశాలకు తరలిపోయాయి.దీంతో దేశ ఆర్థిక వ్యవస్థ అధికంగా ఫైనాన్షియల్ సర్వీసులపై ఆధారపడిపోయింది.ముఖ్యంగా లండన్ నగరం కేంద్రంగా బ్యాంకింగ్,ఇన్వెస్ట్‌మెంట్ రంగాలు విస్తరించాయి.కానీ ఈ రంగాలు దేశవ్యాప్తంగా సమాన అభివృద్ధిని తీసుకురాలేకపోయాయి.లండన్ సంపన్నంగా మారుతుంటే, ఇతర ప్రాంతాలు వెనుకబడిపోయాయి.2008 ప్రపంచ ఆర్థిక మాంద్యం బ్రిటన్‌కు పెద్ద దెబ్బగా మారింది.బ్యాంకింగ్ రంగంపై అధిక ఆధారపడటం కారణంగా ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింది.ఆ తర్వాత ప్రభుత్వం భారీ వ్యయ నియంత్రణ విధానాలను అమలు చేసింది. ప్రభుత్వ ఖర్చులను తగ్గించడం వల్ల ఆరోగ్యం, విద్య, స్థానిక సంస్థలు, సామాజిక సంక్షేమ రంగాలు నిధుల కొరతను ఎదుర్కొన్నాయి.ఈ ప్రభావం ఇప్పటికీ కనిపిస్తూనే ఉంది. ప్రజా సేవల నాణ్యత క్రమంగా పడిపోయింది.బ్రిటన్ ఈ పరిస్థితి నుంచి బయటపడాలంటే దీర్ఘకాలిక నిర్మాణాత్మక సంస్కరణలు అవసరం.ఉత్పాదక రంగాన్ని పునరుద్ధరించడం,టెక్నాలజీ రంగంలో పెట్టుబడులు పెంచడం,గృహ నిర్మాణాలను వేగవంతం చేయడం,విద్య నైపుణ్యాభివృద్ధిపై దృష్టి పెట్టడం కీలకం.అలాగే ప్రాంతీయ అసమానతలను తగ్గించి లండన్ వెలుపల ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది.బ్రిటన్ ఒక్కసారిగా కుప్పకూలిపోతున్న దేశం కాదు. కానీ గత కొన్ని దశాబ్దాలుగా పేరుకుపోయిన నిర్మాణాత్మక సమస్యలు ఇప్పుడు స్పష్టంగా బయటపడుతున్నాయి. ఒకప్పుడు ప్రపంచాన్ని నడిపించిన దేశం, నేడు తన ఆర్థిక భవిష్యత్తును తిరిగి నిర్వచించుకోవాల్సిన పరిస్థితిని ఎదుర్కొంటోంది.ఈ సంక్షోభం నుంచి బయటపడగలదా లేదా అనేది రాబోయే సంవత్సరాల్లో తీసుకునే రాజకీయ, ఆర్థిక నిర్ణయాలపై ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం మాత్రం బ్రిటన్ ఒక కీలక మలుపు వద్ద నిలబడి ఉంది.



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జూన్ 23:** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా నిరోధక వారోత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి డ్రగ్ నిరోధక కార్యక్రమాన్ని జిల్లాస్థాయిలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లో జవహర్ నగర్ లో ఆర్మీ డెంటల్ కాలేజ్ లోగల మాదకద్రవ్యాల నివారణ అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా భారత ప్రభుత్వం -- సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ పరిశీలన విభాగ డాక్టర్ బి నయ్ షా వారు మాట్లాడుతూ,
“మాదక ద్రవ్యాలకు నో చెప్పండి -- జీవితానికి అవును చెప్పండి”
“మాదక ద్రవ్య రహిత తెలంగాణే మన లక్ష్యం -- డ్రగ్ ఫ్రీ తెలంగాణ కోసం మనమందరం చేయి చేయి కలుపుదాం” పిల్లలు తల్లిదండ్రుల పర్యవేక్షణలో పెరగాలని వారు సూచించారు. డ్రగ్స్ రహిత తెలంగాణ, భారతదేశాన్ని తీర్చిదిద్దాలని, దీని బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు తెలియజేశారు.”మాదక ద్రవ్యాలకు నో చెప్పండి -- జీవితానికి అవును చెప్పండి” అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలి. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా సమాజమంతా కలిసి పనిచేసినప్పుడే డ్రగ్ ఫ్రీ తెలంగాణ లక్ష్యం సాధ్యమవుతుంది తెలియజేశారు. అదనపు డ్రగ్ రహిత పర్యవేక్షణ అధికారి రిషిబ్ తివారి వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డ్రక్స్ రహిత నివారణకు, ప్రతి సంవత్సరం జూన్ 26న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా నిరోధక దినోత్సవంను ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా యువత, విద్యార్థులు మరియు ప్రజల్లో మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించడం అత్యంత అవసరం. మాదక ద్రవ్యాల వినియోగం వ్యక్తి ఆరోగ్యాన్ని, కుటుంబ వ్యవస్థను, సమాజ శాంతి భద్రతలను తీవ్రంగా దెబ్బతీస్తుంది. యువత తమ భవిష్యత్తును సురక్షితంగా నిర్మించుకోవాలంటే మాదక ద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలి. నార్కోటిక్ డిపార్ట్మెంట్ ఏసిపి డాక్టర్ రమేష్ వారు మాట్లాడుతూ,



డ్రగ్స్‌కు వ్యతిరేకంగా సమాజమంతా కలిసి పనిచేసినప్పుడే డ్రగ్ ఫ్రీ తెలంగాణ లక్ష్యం సాధ్యమవుతుంది.ఈ సందర్భంగా ప్రజలు, యువత, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు అన్ని ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి “డ్రగ్ ఫ్రీ తెలంగాణ” నిర్మాణానికి తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.
డ్రగ్ ఫ్రీ తెలంగాణే మన లక్ష్యం -- మనమందరం కలిసి ఆరోగ్యకరమైన, సురక్షితమైన తెలంగాణను నిర్మిద్దాం. ఇట్టి కార్యక్రమంలో యువత యువకులకు మాదకద్రవ్యాల నిరోధ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శారద, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ హేమలత, జవహర్ నగర్ ఇన్స్పెక్టర్ సైదులు, నషాముక్తి భారత్ అభియాన్ ప్రోగ్రామ్ మేనేజర్ జయంతి, పీహెచ్సీ డాక్టర్ హరిత, అల్వాల్ సిడిపిఓ స్వాతి, ఈగల్ టీం ఇన్స్పెక్టర్ ప్రసాద్, ఇట్టి కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువత యువకులు మరియు తల్లిదండ్రులు, సూపర్వైజర్లు అంగన్వాడి టీచర్లు, డి డబ్ల్యు ఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భద్రత, విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యం: అదనపు కలెక్టర్




**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జూన్ 23:** జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ ఫైజాన్ అహ్మద్, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవి ఆధ్వర్యంలో జిల్లాలోని సమస్త హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులకు మరియు మండల విద్యాశాఖ అధికారులకు సమావేశం నిర్వహించబడింది విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా పలు విషయాలపై సూచనలు ఇవ్వడం జరిగింది . వివిధ అంశాలు. విద్యార్థుల తక్కువగా ఉన్న పాఠశాలలో ఎన్రోల్మెంట్ కోసం నెల రోజులలో కృషి చేయాలని. ఉపాధ్యాయులు జిల్లా యొక్క ఎఫ్ ఎల్ ఎన్ ర్యాంకింగ్ రాష్ట్రంలో ముందు ఉంచుటకు కృషి చేయాలి, వర్షాకాలంలో విద్యార్థుల సురక్షిత కోసం చర్యలు చేపట్టాలని దానికి అనుగుణంగా కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు మరియు ప్రణాళికతో పనిచేసి ప్రతి పాఠశాల సందర్శించి ఉపాధ్యాయులకు మార్గదర్శనం చేయాలి. ప్రతినెల చర్చించి అన్ని అంశాల మీద రివ్యూ మీటింగ్ ఉంటుంది కాబట్టి తప్పక అన్ని అంశాలను చక్కగా ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని దానికి జిల్లా పాలకవర్గం పూర్తి సహాయ సహకారాలు అందిస్తోంది అని తెలియజేశారు.

## రెవెన్యూ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలి: విజయేందర్ రెడ్డి

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జూన్ 23:** భూభారతి, రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి దరఖాస్తుదారుల సమస్యలను పరిష్కరించాలని కీసర తహాసీల్దార్ యాదగిరి రెడ్డిని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశించారు.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మంగళవారం కీసర తహాసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి, రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల పురోగతిని పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి దరఖాస్తుదారుల సమస్యలను పరిష్కరించాలని తహాసీల్దార్ కు సూచించారు. అదేవిధంగా అదనపు కలెక్టర్ కార్యాలయ సాధారణ తనిఖీ నిర్వహించారు.



# ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పరామర్శ



**జహీరాబాద్, జూన్ 23 ప్రజాబలం ప్రతినిధి:** డీసీఎంఎస్ మాజీ చైర్మన్ మల్కాపురం శివకుమార్ తండ్రి ఈశ్వరయ్య మృతి పట్ల దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం జహీరాబాద్ పట్టణంలోని శివకుమార్ ఇంటికి స్థానిక ఎమ్మెల్యే మాణిక్ రావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దేవేందర్ రెడ్డి తో కలిసి చేరుకుని స్వర్గీయ ఈశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ శివకుమార్ ను పరామర్శించి ధైర్యాన్ని తెలిపారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండప్ప, బిజెపి సీనియర్ నాయకులు భాస్కర్ యాదవ్, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, ముఖిమ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, నారాయణ యాదవ్, కేతకి మాజీ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ ఎంపీపీ షౌకత్, టిఆర్ఎస్ నాయకులు మిథున్ రాజ్ ,తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## రైతులకు విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి
### - మండల వ్యవసాయ అధికారి లావణ్య



**జహీరాబాద్, జూన్ 23 ప్రజాబలం ప్రతినిధి:** మండలంలోని రైతులు విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి లావణ్య తెలిపారు. జహీరాబాద్ మండలంలోని హుగ్గేల్లి గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విమల శ్రీనివాస్ రెడ్డి తో కలిసి రైతులకు ఉచిత విత్తనాల మినీ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు కంది, పెసర, మినుము, విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. వీటితోపాటు నాన్న యూరియా నానోడిఏపీ కూరగాయల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఏ ఈ ఓ, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


# మానవత్వం పరిమళించిన వేళ



హైద్రాబాద్ జూన్ 23: మానవత్వం పరిమళించిన వేళనిరంతరం నిరంతరం విధినిర్వహణలో అప్రమత్తతతో ఉంటూ...సేవలందిస్తున్న హోమ్ గార్డ్స్ ఒక చిన్నారి విషయం లో మానవత్వం చాటు కొని ఒక్కటై నిలిచారు...తమ తోటి హోమ్ గార్డ్ కూతురు ఆరు ఏళ్ల చిన్నారికి అండగా నిలిచి వైద్య ఖర్చుల కోసం సాయం అందించి భరోసాగా నిలిచి నీకు మేము ఉన్నాము అని ధైర్యం చెప్పారు.వివరాల్లోకి వెళితే కాచిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో హోమ్ గార్డ్ గా విధులు నిర్వర్తిస్తున్న ఎ. నాగయ్య కూతే అర్పుద కు సడన్ గా సుగర్ లెవెల్స్ ఎక్కువ అయి అస్వస్థతకుగురైంది..చిన్నారి పరిస్థితి గురించి ఆందోళన చెందుతున్న హోమ్ గార్డ్ నాగయ్యకు.కాచిగూడ ట్రాఫిక్ సిబ్బంది ధైర్యం చెప్పారు..ఇన్స్పెక్టర్ కౌశిక్ ఆధ్వర్యం లో అప్పటికప్పుడు సిబ్బంది అంతా కలసి నలభై వేల రూపాయలు తమ వంతు సాయం ..హోమ్ గార్డ్ నాగయ్య కు సాయం అందించారు..సకాలం లో ఆస్పత్రిలో చికిత్స అందించడం తో చిన్నారి కోలుకుంది...కాచిగూడ ఇన్స్పెక్టర్ తో పాటు ా× లు వీరమల్లు ,జ్ఞానేశ్వర్ ,శ్రీకాంత్, ఖ.ు నాయక్ , రాకేష్, ఏఎస్ఐ రాజశేఖర్ రెడ్డి.ఠాగూర్. విజయ్ కుమార్. శ్రీనివాస్ భాస్కర్ కానిస్టేబుల్స్ శ్రీనివాస్. హోం గార్డ్ నారాయణ రెడ్డి. కాచిగూడ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# డెక్కన్స్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆద్వర్యం లో ఆరోగ్య శిబిరం

హైద్రాబాద్ జూన్ 20:ప్రపంచ రక్తదాతల దినోత్సవం పురస్కరించుకొని డెక్కన్స్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్‌లో ఆరోగ్య శిబిరం, రక్తదాన శిబిరం నిర్వహించారుఈ కార్యక్రమంలో ఆరోగ్య పరీక్షలుచేయించుకోవడంతో పాటు పలువురు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కంటి పరీక్షలు, దంత పరీక్షలు, సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు.



ఈ సందర్భంగా సొసైటీ ఎగ్జిగ్యుటీ మెంబర్ జి.మాధవి మాట్లాడుతూ, రక్తదానం ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి




ఆరోగ్యవంతుడు క్రమం తప్పకుండా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. సమాజ సేవలో భాగంగా ఇలాంటి ఆరోగ్య మరియు రక్తదాన శిబిరాలను భవిష్యత్తులో మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు.

### ఢిల్లీలో తెలంగాణ కళా వైభవంప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సహస్ర మహోత్సవ సామ్రాట్ శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి

### తెలంగాణ ఉద్యోగుల సంఘ గౌరవ అధ్యక్షులు, సుప్రీంకోర్టు న్యాయవాది ఎ పద్మాచార్యులు



హైద్రాబాద్ జూన్23 :ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత, నిత్య విశ్వశాంతి కాంక్షికులు, తెలంగాణ సాంస్కృతిక దూత, ప్రపంచ సమైక్యత వాది, విశ్వ కళావిరాట్ డా. వంగాల శాంతి కృష్ణ ఆచార్య గారి సారధ్యంలో తెలంగాణ రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ, జిఎడి, తెలంగాణ భవన్ న్యూఢిల్లీ తెలంగాణ ప్రభుత్వం వారి సౌజన్యంతో, కవిన్ ఫ్రెండ్లీ ఫౌండేషన్ - యుఎస్ఏ మరియు"తాకా" తెలుగు అలయన్స్ ఆఫ్ కెనడా వారి సహకారంతో జూన్ 27 ఓ 28, 2026న డా. బిఆర్ అంబేద్కర్ ఆడిటోరియం, తెలంగాణ / ఏపీ భవన్, న్యూఢిల్లీ లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ పుష్కర దినోత్సవాన్ని పురస్కరించుకొని విశ్వ కళా దర్శనం పేర అంబరాన్ని తాకే సంబరాల మధ్య శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి అత్యంత వైభవోభితంగా 1122వ అంతర్జాతీయ సాంస్కృతిక సంబర మహోత్సవాలు నిర్వహించనున్నారని ఉత్సవాల నిర్వహణ కమిటీ కన్వీనర్, తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంఘ గౌరవ అధ్యక్షులు, సుప్రీంకోర్టు న్యాయవాది ఎ. పద్మాచారి మంగళవారం హైదరాబాదులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు

నాలుగు దశాబ్దాలుగా (41 సంవత్సరాలుగా) విశ్వవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిన శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి నిర్వహిస్తున్న ఈ మహోత్సవాలలో రాష్ట్ర, కేంద్ర మంత్రులు, దేశ విదేశాలకు చెందిన అతిరథ మహారధులు, సాంస్కృతిక కళాకారులు, సాహితీవేత్తలు, సామాజిక సేవకులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ప్రతినిధులతో తెలంగాణ సంస్కృతిని, సాంస్కృతిక వైభవాన్ని ప్రతిష్టాత్మకంగా చాటనున్నారని అన్నారు.

1985లో బతుకమ్మ తల్లి జన్మస్థలమైన వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని చౌటపల్లి గ్రామంలో స్థాపించబడిన శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి, నాలుగు దశాబ్దాలుగా గ్రామీణాభివృద్ధి, సామాజిక సేవ, విద్య, వైద్యం, క్రీడలు, కళలు, ధార్మిక, ఆధ్యాత్మికత, పరిశోధన తదితర తొమ్మిది రంగాలలో విశిష్ట సేవలు అందిస్తూ, ప్రపంచంలోని 54 దేశాలలో ఇప్పటివరకు 1121 అంతర్జాతీయ సాంస్కృతిక మహోత్సవాలను విజయవంతంగా నిర్వహించి తెలంగాణ విశిష్టతనూ, భారతీయ సంస్కృతి వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసిందన్నారు. కాగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ పుష్కర దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యూఢిల్లీ లో ఈ అంతర్జాతీయ సాంస్కృతిక మహోత్సవాలను వైభవోపేతంగా నిర్వహించనుందన్నారు.

దేశాలు వేరైనా, మతాలు వేరైనా, జాతులు వేరైనా, సమస్త సృష్టి నిలయ, లయకారకుడైన భగవంతుడు ఒక్కడే అన్నసత్యత్వాన్ని మానవులంతా గ్రహించి, ప్రపంచ శాంతిని కాంక్షించి, మానవ సమైక్యత, సౌభాతృత్వం, ప్రేమ, సోదరభావాల సందేశాన్ని కళారూపాల ద్వారా వ్యాప్తి చేస్తున్న డా. శాంతి కృష్ణ ఆచార్య గారి సేవా దృక్పథాన్ని ఈ మహోత్సవాలకు మరింత ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు, సాంస్కృతిక కళాభిమానులు, కళాకారులు, మీడియా ప్రతినిధులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా మనఃపూర్వక ఆహ్వానం పలికారు, మరిన్ని వివరాలకు o91 98492 62619, o91 93909 96446 నెంబర్లను సంప్రదించాలని మహోత్సవాల ముఖ్య ప్రతినిధి, ఎ. పద్మాచారి తెలిపారు.

## క్రమశిక్షణ కలిగిన క్రీడాకారులే విజయం సాధిస్తారు

## మంత్రి వాకిటి శ్రీహరి




హైద్రాబాద్ జూన్ 23 ; మిలిటరీ సైనికులకు ఉన్నంత క్రమశిక్షణ క్రీడాకారులకు ఖచ్చితంగా ఉండాలని క్రమశిక్షణ కలిగిన క్రీడాకారులే అంతిమంగా విజయం సాధిస్తారని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.

తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలోనిర్వహించిన ఒలంపిక్ డే రన్ 2026 లో రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గారు పాల్గొన్నారు.నగరంలోని ఎల్ బీ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి తో పాటు తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, సాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేణుగోపాలచారి లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,

ప్రతి ఒక్కరిలో ఒలంపిక్ స్ఫూర్తిని నింపేలా ప్రపంచవ్యాప్తంగా ప్రతీ సంవత్సరం ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఒలంపిక్ డే రన్ అనేది కేవలం క్రీడల పట్ల ఆసక్తిని పెంచడమే కాకుండా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఇది దోహదపడుతుందని అయన అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి మల్లారెడ్డి కోశాధికారి సతీష్ గౌడ్, ప్రవీణ్ శోభన్ మనోహర్ ప్రతాప్ రెడ్డి స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్లు అనిత,రవీందర్, శ్రీనివాస్ పి ఆర్ ఓ కాలేరు సురేష్ తదితరులు పాల్గొన్నారు

# దేశంలో చురుగ్గా కదులుతున్న నైరుతి రుతుపవనాలు



న్యూ డిల్లి జూన్ 23 :గత కొన్నిరోజులుగా ఎండలు, ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలకు భారత వాతావరణ శాఖ చల్లని వార్త చెప్పింది. దేశంలో నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నట్లు పేర్కొంది. తెలంగాణతో పాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, బిహార్‌లోకి ప్రవేశించాయని, వేగంగా విస్తరిస్తున్నాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. దీంతో ఆయా రాష్ట్రాల్లో పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.

# సర్-2026 జాబితాలో మీ పేరు ఉండాలంటే ఎన్యుమరేషన్ ఫారం తప్పకుండా నింపాల్సిందే..



హైద్రాబాద్ జూన్ 23 ; సర్-2026 (ప్రత్యేక సమగ్రసవరణ(సర్)జాబితాలో మీ పేరు ఉండాలంటే ఎన్యుమరేషన్ ఫారం తప్పకుండా నింపాల్సిందేనని అధికారులు చెబుతున్నారు. ఏళ్లుగా ఓటేస్తున్నామంటే అలా కుదరదని స్పష్టం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా చేపట్టే ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) కార్యక్రమంలో భాగంగా ఇలా చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి(డీఈవో), జీహెచ్?ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ స్పష్టం చేశారు. ఈ నెల 25 నుంచి హైదరబాద్ మహానగరంలో ఓటరు పత్రాల పంపిణీ మొదలవుతుందని, జులై 24న ముగుస్తుందని తెలిపారు. నెలరోజులపాటు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు.

ఎన్యుమరేషన్ పత్రాలు నింపినవారి వివరాలతో మాత్రమే ముసాయిదా ఓటరు జాబితా తయారవుతుంది. ముసాయిదాలోని ఓట్లపై నెల రోజుల పాటు ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరిస్తామన్న ఆయన ఆయా ఓటర్లకు నోటీసులు ఇస్తామని చెప్పారు. ఓటరు తగు పత్రాలను అందజేస్తే పరిశీలించి నిర్ణయం తీసుకుంటారు.

గుర్తింపు కార్డుల అవసరం లేదు

అక్టోబరు 1, 2026న తుది ఓటరుజాబితా ముద్రిస్తామని, ముసాయిదా నుంచి తొలగించిన ఓటర్ల వివరాలను కూడా ప్రకటిస్తామన్నారు. బూత్ లెవల్ ఆఫీసర్ ఇంటికి వచ్చిన సమయానికి తాళం వేసి ఉంటే తలుపు, కిటికీల నుంచి పత్రాలను లోపలికి వేస్తారని పేర్కొన్నారు. వాటిలో వివరాలు నింపి సిద్ధంగా ఉంచుకోవాలన్న ఆయన మరో రోజు బీఎల్వో వచ్చి పత్రాలను తీసుకుంటారని పేర్కొన్నారు. ఎన్యుమరేషన్ పత్రాలతో ఎలాంటి గుర్తింపు కార్డులను ఇవ్వాల్సిన అవసరం లేదు.

జాబితాలో పేరు లేకుంటే?

ఎన్యుమరేషన్ పత్రాన్ని అధికారులు ఇవ్వరు. వారు ఓటరుగా నమోదయ్యేందుకు ఎప్పటిలాగే ఫారం-6 నింపాల్సి ఉంటుంది. వారికి సర్-2026 సర్వేతో ఎటువంటి సంబంధం ఉండదు. ఇటీవల ఎన్నికల్లో ఓటు వేసిన నియోజకవర్గం నుంచి మరో నియోజకవర్గానికి ఇల్లు మారిన ఓటర్లకు కూడా ఎన్యుమరేషన్ పత్రం ఇచ్చేది ఉండదు. ప్రస్తుత ఓటరు గుర్తింపు కార్డులోని అడ్రస్?లోనే సదరు వ్యక్తులు ఎన్యుమరేషన్ ఫారం అందుకోవాలి. ఆ చిరునామాతోనే వివరాలను నింపి ఇవ్వాలి. హైదరాబాద్ నగరంలో వివిధ రాష్ట్రాల ఓటర్లను దృష్టిలో ఉంచుకుని రాజకీయ పార్టీల అభ్యర్థన మేరకు ఇంగ్లీష్?లో ముద్రించిన ఎన్యుమరేషన్ పత్రాన్ని పంపిణీ చేస్తున్నారు.

ఓటరు సంతకం చేయాలి

ఎన్యుమరేషన్ పత్రంలో నింపిన వివరాలు సరైనవని తెలుపుతూ ఓటరు లేదా ఓటరు కుటుంబ సభ్యులు సంతకం చేయాల్సి ఉంటుంది. జూనియర్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఇతర సిబ్బందిని బీఎల్వోలుగా నియమించారు.

వారు ప్రతి పత్రాన్ని పరిశీలించి అందులోని వివరాలను బీఎల్వో యాప్‌లో నమోదు చేస్తారన్న ఆయన బీఎల్వో అప్‌లోడ్ చేసే వివరాలను సహాయ ఈఆర్వో, ఈఆర్వోలు ఆమోదిస్తారు. వారికి ఏ మాత్రం అనుమానం వచ్చినా సదరు ఓటరుకు నోటీసు వెళ్తుందని. అనుమానాన్ని నివృత్తి చేసుకునేందుకు అవసరమైన పత్రాన్ని ఇవ్వాల్సి ఉంటుంది.

# కేంద్ర మంత్రులను కలిసిన తుమ్మల, ఉత్తమ్



**మొదటి పేజీ తరువాయి**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్-ఆయిల్ పామ్ (చీవీజుూ-ూ్రూ) లక్ష్యాలను అత్యంత సమర్థవంతంగా అమలు చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని మంత్రి తుమ్మల వివరించారు. రాష్ట్రంలో ఇప్పటికే సుమారు 3 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరించగా, 70 వేల మందికిపైగా రైతులు ఈ పంటను సాగు చేస్తున్నారని తెలిపారు. రాబోయే మూడేళ్లలో ఈ విస్తీర్ణాన్ని 10 లక్షల ఎకరాలకు పెంచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. భారత్ ప్రస్తుతం వంటనూనెల అవసరాల్లో దాదాపు 60 శాతానికి పైగా దిగుమతులపైనే ఆధారపడుతోందని, ఈ పరిస్థితిని మార్చేందుకు కేంద్రం ప్రవేశపెట్టిన చీవీజుూ-ూ్రూ కార్యక్రమం దేశ ఆర్థిక వ్యవస్థకు, రైతాంగానికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. అయితే ఇటీవల క్రూడ్ పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని 44 శాతం నుంచి 16 శాతానికి తగ్గించడం వల్ల దేశీయ ఆయిల్ పామ్ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

దిగుమతి సుంకం తగ్గింపుతో విదేశాల నుంచి చౌక ధరలకు పామాయిల్ దిగుమతులు పెరిగి దేశీయ మార్కెట్లో ధరలు పడిపోతున్నాయని, దీనివల్ల ఆయిల్ పామ్ రైతులు ఉత్పత్తి చేస్తున్న ఫ్రెష్ ఫ్రూట్ బంచ్ (ఫీఫీదీ)లకు గిట్టుబాటు ధర లభించడం లేదని వివరించారు. దీర్ఘకాలిక పంట అయిన ఆయిల్ పామ్ సాగుకు రైతులు భారీగా పెట్టుబడులు పెడుతున్న నేపథ్యంలో ధరల అనిశ్చితి రైతుల్లో ఆందోళన కలిగిస్తోందన్నారు.

దిగుమతి సుంకాన్ని తిరిగి 44 శాతానికి పెంచడం ద్వారా దేశీయ ఆయిల్ పామ్ రైతులకు రక్షణ కల్పించడంతో పాటు, కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన ఆత్మనిర్భర్ భారత్, ఎడిబుల్ ఆయిల్ స్వయం సమృద్ధి లక్ష్యాలు కూడా సాధ్యమవుతాయని మంత్రులు పేర్కొన్నారు. అలాగే ఆయిల్ పామ్ రైతులకు కనీస గ్యారంటీ ధర (వీఅఅఎబఎ +ఋతీఋత్వవవ ్రతీఅఌవ - వీ+ూ) విధానాన్ని అమలు చేసే అంశాన్ని కూడా కేంద్రం పరిశీలించాలని కోరారు.

తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఆయిల్ పామ్ రైతుల భవిష్యత్తు దృష్ట్యా దిగుమతి సుంకాన్ని పునరుద్ధరించి రైతులకు భరోసా కల్పించాలని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని మంత్రులు విజ్ఞప్తి చేశారు.

అదేవిధంగా కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలంగాణ రైతాంగానికి సంబంధించిన పలు కీలక అంశాలపై వినతిపత్రాలు సమర్పించారు. రాష్ట్రంలో ఈ ఏడాది వానాకాలం వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో డి.ఎ.పి, యూరియా ఎరువుల అవసరం గణనీయంగా పెరిగిందని, కేంద్రం కేటాయించిన కోటాకు మరియు వాస్తవ సరఫరాకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని వెంటనే పూడ్చి, రాష్ట్రానికి పూర్తి స్థాయిలో ఎరువులు అందించాలని కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఎరువుల సరఫరాను నిరంతరాయంగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పప్పుధాన్యాలు, నూనెగింజల కొనుగోళ్లపై ప్రస్తుతం అమలులో ఉన్న 25 శాతం పరిమితి రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నదని పేర్కొన్నారు. రైతులు ఉత్పత్తి చేసిన మొత్తం పంటను కనీస మద్దతు ధర (మీూ్రా) కింద కొనుగోలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుని ఆ పరిమితిని పూర్తిగా తొలగించాలని కోరారు. దీంతో పప్పుధాన్యాలు, నూనెగింజల సాగుకు మరింత ప్రోత్సాహం లభించడంతో పాటు దేశ ఆహార భద్రత, దిగుమతుల తగ్గింపుకు కూడా దోహదపడుతుందని వివరించారు.

ఈ ఏడాదితెలంగాణలో రికార్డు స్థాయిలో సుమారు 15 లక్షల టన్నుల మొక్కజొన్న, 3 లక్షల టన్నుల జొన్నల ఉత్పత్తి నమోదైందని, మార్కెట్ ధరలు కనీస మద్దతు ధర కంటే దిగువకు పడిపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే భారీ ఆర్థిక భారం భరించి మొక్కజొన్న, జొన్నలను కొనుగోలు చేసిందని, ఈ పంటలను కూడా కేంద్ర ప్రభుత్వ కొనుగోలు విధానంలో చేర్చి మీూ్రాపై సేకరించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా రసాయనాలు-ఎరువుల శాఖ మంత్రి జగత్ ప్రకాశ్ నడ్డాకు తెలంగాణలో ఎరువుల సరఫరా, పోషకాధారిత ఎరువుల సబ్సిడీ (చీదీూ) విధానంలో మార్పులకు సంబంధించి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇటీవల పలు లేఖలు రాయగా... ఈ వినతులపై స్పందించిన కేంద్ర మంత్రి తెలంగాణలో యూరియా, డి.ఎ.పి. తదితర ఎరువుల లభ్యత, సరఫరాపై కేంద్ర ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తోందని, రాష్ట్ర రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని శాఖ అధికారులను ఆదేశించినట్లు తన లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రస్తావించిన అంశాలపై కేంద్రం సానుకూలంగా స్పందించడం రైతాంగానికి ప్రయోజనకరంగా మారుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ సమావేశాలలో మంత్రులు తుమ్మల, ఉత్తమ్ ల వెంట ఎంపిలు రఘువీర్ మరియు కొండ విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# డీ లిమిటేషన్ వరకు వైసీపీ కాపు నేతల టైం పాస్!

విజయవాడ, జూన్ 23, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కాపు నేతలు మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. మొన్నటి ఎన్నికల్లో ఓటమి తర్వాత వారిలో ఒక రకమైన భయం ఉంది. కానీ ప్రత్యామ్నాయం లేకపోవడంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే వారంతా కొనసాగుతున్నారు. కూటమి పార్టీలో చేరాలనుకున్నా.. ఆ మూడు పార్టీల నాయకత్వాలు పెద్దగా ఆసక్తి చూపలేదు. దీంతో వైసీపీలోనే ఉంటూ కాస్త హడావిడి చేస్తున్నారే తప్ప.. మనస్ఫూర్తిగా పనిచేయని కాపు నేతలు వైసీపీలో అధికంగా ఉన్నారు. ముఖ్యంగా గోదావరి జిల్లాలో అయితే ఉన్నామంటే ఉన్నాం అన్నట్టు వైసిపిలో కొనసాగుతున్నారు. రెండేళ్లు అవుతున్నా పార్టీలో ఎటువంటి పురోగతి లేదు. పుంజుకున్న దాఖలాలు లేవు. ఆపై కూటమి సమన్వయంతో ముందుకు సాగుతోంది. ఈ పరిస్థితుల్లో వైసీపీలో ఉంటే తమ పొలిటికల్ కెరీర్ క్లోజ్ అయిపోతుందని భయం ఆ నేతల్లో ఉందిమొన్నటి ఎన్నికల్లో కూటమికి రికార్డు స్థాయిలో మెజారిటీ లభించింది. ఆ ఫలితాలు చూశాక చాలామంది వైసిపి నేతలకు భవిష్యత్తుపై ఆశలు పోయాయి. అందుకే కూటమి పార్టీల్లోకి జంప్ కావాలని భావించారు. కానీ స్థానిక రాజకీయాల దృష్ట్యా కూటమి పార్టీల నుంచి గ్రీన్ సిగ్నల్ లభించలేదు. ఈ నేతలంతా అటు వెళ్లలేక.. ఇటు ఉండలేక వైసీపీలోనే ఉండిపోవాల్సి వచ్చింది. వైసీపీలో ఉంటూ ఉనికి కోసం వారు చేసే ప్రయత్నం అంతా ఇంతా కాదు. మళ్లీ ఇప్పుడు కాపు ఆత్మీయ సదస్సులు అంటూ సరికొత్త రాగాలు అందుకుంటున్నారు. నిన్ననే కాపు నేతల ఆత్మీయ సదస్సు జరిగింది. కాపులకు రాజ్యాధికారం కావాలన్నట్టు వారు మాట్లాడారు. వైసీపీకి దీంతో సంబంధం లేదు అని సంకేతాలు ఇచ్చారు. అయితే వీరు పార్టీ కోసం.. జగన్మోహన్ రెడ్డి కోసం ఈ ప్రయత్నం చేయలేదు. కేవలం అవకాశాల కోసం ఎదురు చూస్తున్నట్టు కనిపించారు. పవన్ కళ్యాణ్ కు వ్యతిరేకంగా కాపుల ఆత్మీయ సమావేశం పెట్టారు. కూటమి నుంచి పవన్ బయటకు వచ్చేలా ఒత్తిడి పెంచేందుకు ఈ ప్రయత్నం చేశారు. కానీ అంతకుమించి నిజం ఏంటంటే రాజకీయ భవిష్యత్తు ఇస్తామంటే.. వచ్చే ఎన్నికల్లో టికెట్లు ఇస్తామంటే మాత్రం వీరంతా కూటమి గూటికి చేరడం ఖాయం. ముఖ్యంగా జనసేన వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. త్వరలో డీలిమిటేషన్ జరగనున్న దృష్ట్యా దాదాపు 80 సీట్లు పెరుగుతాయి. వాటిలో వారి వారసులకు అవకాశం కల్పిస్తామన్న మరుక్షణం వారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పడం ఖాయం. ఈ కాపు ఆత్మీయ సమావేశాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యూహంలో భాగంగా జరగవచ్చు. కానీ వాటిని తమ వారసులకు ఒక రాజకీయ వారధిగా మార్చుకోవాలని చూస్తున్నారు నేతలు. శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు ఉన్న కాపు నాయకులు పునరాలోచనలో ఉన్నారు. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నాం కాబట్టి అధినేత జగన్ ఆదేశాల ప్రకారం ఆత్మీయ సదస్సులు పెట్టాలని నిర్ణయించారు. కానీ ఇందులో మెజారిటీ కాపు నేతలు పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చే నెలలో డిలిమిటేషన్ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందిన మరుక్షణం ఏపీలో రాజకీయాలు మారిపోతాయి. ప్రస్తుతం వైసీపీలో ఉన్న కాపు నేతలంతా వచ్చే ఎన్నికల వరకు ఆ పార్టీలో ఉంటారు అనుకోవడం చాలా తప్పు. వారు కూటమి నుంచి వచ్చే గ్రీన్ సిగ్నల్ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ ఆత్మీయ సమావేశాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం అని జగన్ అనుకున్నారు. కానీ జస్ట్ టైం పాస్ అని కాపు నేతలు భావిస్తున్నారు. మొత్తానికైతే జూలైలో డీలిమిటేషన్ బిల్లు ఆమోదం పొందిన మరుక్షణం చాలామంది కాపు నేతలు వైసీపీకి గుడ్ బై చెప్పడం ఖాయం. అటువంటి వారంతా టిడిపి కంటే జనసేన వైపు వెళ్తారు. అలా ప్లాన్ చేస్తున్నారన్నమాట.

# శేర్లింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది




**మియాపూర్ (ప్రజాబలం ప్రతినిధి నరేష్) జూన్ 23** మంగళవారం మియాపూర్ నేరన్ గార్డెన్లో శేర్లింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు ముఖ్యఅతిథిగా.. ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, వివేక్, జగదీష్ రెడ్డి, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి శేర్లింగంపల్లి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు... ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ శేర్లింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేలకోట్ల రూపాయలతో ప్రపంచాన్ని ఆకర్షించే విధంగా అభివృద్ధి చేశామని.. కానీ ఇక్కడున్న ఎమ్మెల్యే కనీసం జ్ఞానం లేకుండా బి ఆర్ ఎస్ ప్రభుత్వం సమయంలోనే 9000 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామన్న విషయం తానే చెప్పుకుని తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం లో అభివృద్ధి జరిగిందని చెప్పడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.. అలాగే ఎస్ఐఆర్ విషయంలో కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని ఓటు అనే ఆయుధంతో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.. అబద్ధపు హామీలతో రేవంత్ రెడ్డి గద్దెనెక్కాడని ..తులం బంగారం మహిళలకు 2500 ఇవన్నీ ఎక్కడా అని ప్రశ్నించారు... కేసీఆర్ మళ్ళీ ఎప్పుడు అధికారంలోకి వస్తారా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని ..అన్ని రంగాలు కుచించుకుపోయి ప్రజల జీవన ప్రమాణాలు ఆధ పాతాళానికి వెళ్లాయని.. ఈ సందర్భంగా ఆయన అన్నారు.. ఎస్ఐఆర్ విషయంలో ఓటు ఏ విధంగా కాపాడుకోవాలన్నది తెరపై వివరణ ఇచ్చారు ... అలాగే సభ్యత్వ నమోదుకు సంబంధించి బి .ఆర్ .ఎస్ పార్టీ యాప్ త్వరలోనే రాబోతుందని.. నేరుగా అందులోనే బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం నమోదు చేసుకోవచ్చని తెలియజేశారు.. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున నాయకులు ,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు..



# ఉత్తరాంధ్ర అభివృద్ధి పరుగులు

విశాఖపట్టణం, జూన్ 23, ఉత్తరాంధ్ర పై వెనుకబాటు ఒక అపవాదు ఉంది. విశాఖ జిల్లాను పక్కన పెడితే విజయనగరం తో పాటు శ్రీకాకుళం జిల్లా వెనుకబడి ఉన్నాయన్నది ఇప్పటివరకు ఉన్న ప్రచారం. అయితే దానికి చెక్ పడనుంది. ఉత్తరాంధ్ర అన్ని విధాల అభివృద్ధికి పునాది పడింది. వచ్చే నెలలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం జాతికి అంకితం చేయనున్నారు. మరోవైపు విశాఖ తో పాటు ఉత్తరాంధ్రకు భారీగా పెట్టుబడులు వస్తున్నాయి. ఇప్పటికే గూగుల్ డేటా సెంటర్ రాకతో.. ఐటీ అనుబంధ పరిశ్రమల చూపు విశాఖ వైపు ఉంది. కేవలం విశాఖ మాత్రమే కాదు విజయనగరం తో పాటు శ్రీకాకుళం జిల్లాలో కూడా ఈ పరిశ్రమల విస్తరణకు అవకాశం ఉంది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అనేది ఉత్తరాంధ్రకు గేమ్ చేంజర్గా నిలవనుంది. అన్ని రంగాల అభివృద్ధికి ఇది దోహదం కానుంది. పైగా సువిశాల తీర ప్రాంతం ఉత్తరాంధ్ర సొంతం. పర్యాటకంగానూ చాలా కీలక ప్రాజెక్టులు నిర్మితం కానున్నాయి ఉత్తరాంధ్రలో. కేవలం ఉత్తరాంధ్ర మాత్రమే కాదు పక్కనే ఉన్న ఒడిస్సా, చత్తీస్గడ్ ప్రజలు సైతం భోగాపురం ఎయిర్పోర్ట్ మీదుగా రాకపోకలు సాగించనున్నారు. కచ్చితంగా ఇది విశాఖ తో పాటు ఉత్తరాంధ్రకు కలిసి వచ్చే అంశం. ఇతర రంగాల్లో కూడా అభివృద్ధి సాధిస్తే ఆదాయం భారీ స్థాయిలో సమకూరే అవకాశాలు ఉన్నాయిమరోవైపు విశాఖ- రాయపూర్ గ్రీన్ హైవే ఈ ఏడాది అందుబాటులోకి రానుంది. ఒడిస్సా తో పాటు చత్తీస్గడ్ వరకు 500 కిలోమీటర్ల మేర ఈ రహదారి దాదాపు నిర్మితమైంది. దీంతో ఉత్తరాది రాష్ట్రాలకు కనెక్టివిటీ పెరుగుతుంది. ప్రధానంగా ఉత్తరాంధ్రలో తయారీ రంగ పరిశ్రమలతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు మరింత అభివృద్ధి కానున్నాయి. శ్రీకాకుళంలో కొబ్బరి జీడి ఉత్పత్తులకు జాతీయస్థాయి మార్కెట్ కలగనుంది. వీటితో పాటు అటవీ ప్రాంతాల్లో లభించే అటవీ ఉత్పత్తులకు సైతం మార్కెట్ సదుపాయం రానుంది. రవాణా మరింత మెరుగు పడనుంది. రవాణా అందుబాటులోకి రావడంతో ఔత్సాహికులు పరిశ్రమలు పెట్టేందుకు ఆసక్తి చూపుతారు. భారీగా పెట్టుబడులు కూడా పెడతారు. మరో రెండేళ్లలో గూగుల్ డేటా సెంటర్ నిర్మితం కానుంది. మరోవైపు రిలయన్స్ డేటా సెంటర్ సైతం ఏర్పాటు చేయనున్నారు. అయితే ఈ ఐటి అనుబంధ పరిశ్రమలు కేవలం విశాఖకు మాత్రమే పరిమితం కావడం లేదు. విజయనగరం తో పాటు శ్రీకాకుళం జిల్లాలో కూడా ఇవి ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. మరోవైపు శ్రీకాకుళం జిల్లాలో కార్గో ఎయిర్పోర్ట్ నిర్మాణం ఏర్పాటుకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. కోస్టల్ క్యారీడార్ తో పాటు మూడో రైల్వే లైన్ నిర్మాణం కానుంది. ఇలా రవాణా పరంగా కనెక్టివిటీ పెంచుకుంటోంది ఉత్తరాంధ్ర. తద్వారా మరింత అభివృద్ధి దిశగా అడుగులు వేయనుంది అన్నమాట.

# సిక్కోలులో మాధురి శీనుల సీన్...

శ్రీకాకుళం, జూన్ 23, త్తరాంధ్ర రాజకీయాల్లో , సోషల్ మీడియా వేదికలపై ఎప్పుడూ ఏదో ఒక హాట్ టాపిక్ తో హల్‌చల్ చేసే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, ఆయన సహచరిణి మాధురి జోడీ.. తాజాగా కొత్తూరు పోలీస్ స్టేషన్ వేదికగా మరో హైడ్రామాకు తెరలేపారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై గతంలో దువ్వాడ శ్రీనివాస్ చేసిన అనుచిత వ్యాఖ్యల కేసులో విచారణ నిమిత్తం పోలీసులు నోటీసులు జారీ చేయడంతో.. ఈ ఇద్దరూ కలిసి కొత్తూరు పీఎస్‌కు హాజరయ్యారు. అయితే, లోపల పోలీసులు దువ్వాడను గదిలో కూర్చోబెట్టి లీగల్ విచారణ జరుపుతుంటే.. బయట మాత్రం మాధురి యూట్యూబ్ ఛానళ్లు, మైకుల ముందు సినిమా రేంజ్ లో డైలాగులు కొడుతూ సీన్ క్రియేట్ చేశారు. పోలీస్ స్టేషన్ గేటు వద్ద నిలబడి, సోషల్ మీడియా ఛానళ్ల కెమెరాలను చూస్తూ మాధురి వదిలిన పవర్ ఫుల్ డైలాగులు కొట్టారు. ఈ జిల్లాలో పోలీసులకు మరే క్రైమ్‌లు దొరకలేదా.. మా ఆయనే దొరికాడా? దువ్వాడ శ్రీనివాస్‌కి ఏమైనా అయితే నేను చూస్తూ ఊరుకోను.. మా ఆయన్ని ఇంతలా హింసిస్తున్న ఆ నా కొడుకులను అసలు వదలను! అంటూ ఆమె ఉగ్రరూపం ప్రదర్శించారు. ఎప్పుడో పాత ఫిర్యాదును పట్టుకుని ఇప్పుడు విచారణకు రమ్మనడం వెనుక కక్షసాధింపు ఉందంటూ అమె అంటున్నారు. మా ఆయన చేసింది తప్పైతే, పవన్ కళ్యాణ్ చేసింది తప్పు కాదా? పవన్ కళ్యాణ్ మా నేత జగన్‌ని తిట్టొచ్చు.. కానీ మా శ్రీను మాత్రం పవన్‌ను తిట్టకూడదా అంటూ సమానత్వ సూత్రాన్ని తెరపైకి తెచ్చారు. ఎన్ని నోటీసులు ఇచ్చినా, ఎన్ని పర్యాయాలు విచారణకు పిలిచినా తాము తగ్గేదే లేదని చాలెంజ్ కూడాచేశారు. నే.. లోపల విచారణ తర్వాత పోలీసులు దువ్వాడను అరెస్ట్ చేస్తారా లేక వదిలేస్తారా అనే ఉత్కంఠను తానే స్వయంగా బిల్డప్ చేశారు. వ్యూస్ కోసం ఆరాటపడే కొన్ని సోషల్ మీడియా ఛానళ్లు ఆమె ఇచ్చిన ఈ ఎలివేషన్లను భలేగా ఎంకరేజ్ చేస్తూ లైవ్‌లు పెట్టడంతో కొత్తూరు పీఎస్ పరిసరాలు కాస్తా పొలిటికల్ షూటింగ్ స్పాట్‌ను తలపించాయి. చట్టపరమైన ఒక సాధారణ పోలీస్ విచారణను సైతం తమకు అనుకూలంగా మార్చుకుని, మీడియాలో స్పేస్ సంపాదించడంలో ఈ జోడీ సక్సెస్ అయిందనే చెప్పాలి. ఒకవైపు దువ్వాడ శ్రీనివాస్ లోపల కామ్ గా సమాధానాలు చెప్పుకుంటుంటే.. బయట మాధురి క్రియేట్ చేసిన ఈ భారీ డైలాగుల షో మాత్రం వైరల్‌గా మారింది.

# శ్రీవాణి నిధులు షిర్డీకి ఇవ్వడం లేదా

విజయవాడ, జూన్ 23, కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తుల నుంచి భారీ సంఖ్యలో విరాళాలు అందుతున్నాయి. ఈ నిధులతో వెంకన్న ఆలయాలతో పాటు ఇతరత్రా ఆలయాల నిర్మాణం, అభివృద్ధి, ఆయా ఆలయాల్లో భక్తుల సౌకర్యార్థం మౌలిక సదుపాయాల కల్పన పనులు చేపడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు సమర్పిస్తున్న విరాళాలను తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) పాలక మండలి నిర్ణయం మేరకు వెచ్చిస్తున్నారు. అయితే షిరిడీ సాయి మందిరాలకు ఈ నిధులు అందడం లేదు. ఇదే విషయంపై తాజాగా వచ్చిన ఓ ప్రశ్నకు సమాధానం ఇచ్చిన ఏపీ దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ట్రస్టు నిధుల వినియోగంపై మరోమారు స్పష్టత ఇచ్చారు. శ్రీవాణి నిధులను హిందూ ధర్మశాస్త్రంలో పేర్కొన్న ఆలయాలకు మాత్రమే వెచ్చించాల్సి ఉంది. ఈ నిబంధన మేరకే టీటీడీ నిర్ణయం తీసుకుంటూ ఉంది. తిరుమలతో పాటు ఇతరత్రా హిందూ ఆలయాలన్నింటికీ దాదాపుగా ఈ ట్రస్టు నిధులను వెచ్చించే అవకాశం ఉంది. అయితే షిరిడీ సాయి ఆలయాల విషయానికి వచ్చేసరికి ఈ ట్రస్టు నిధులను వెచ్చించడానికి వీల్లేని పరిస్థితులు ఉన్నాయి. ఎందుకంటే షిరిడీ సాయి ఆలయం హిందూ ధర్మశాస్త్రంలో పేర్కొనబడలేదు. హిందూ ధర్మశాస్త్రాల్లో పేర్కొన్న దేవాదిదేవుల ఆలయాల వృద్ధి కోసం మాత్రమే ఈ నిధులు వెచ్చించాలని ఓ స్పష్టమైన నిబంధన అమలు అవుతోంది. ఇవే అంశాలను ప్రస్తావించిన మంత్రి ఆనం? అయినా శ్రీవాణి ట్రస్టు నిధుల కోసం వేచి చూసే పరిస్థితి షిరిడీ సాయి ఆలయానికి లేదని చెప్పారు. హిందూ దేవుళ్లకు కేవలం హిందువులు మాత్రమే భక్తులుగా కొనసాగుతుండగా? షిరిడీ సాయికి హిందువులతో పాటుగా ఇతర మతాలకు చెందిన వారు కూడా భక్తులుగా ఉన్న విషయాన్ని మంత్రి తెలిపారు. పౌరాణిక హిందూ ధర్మశాస్త్రాలు, ఆగమ సంప్రదాయాల్లో షిర్డీ సాయికి స్థానం లేదని, శ్రీవాణి నిధులను సనాతన ధర్మ ప్రచారం, వైదిక సంప్రదాయాల పరిరక్షణ కోసమే వినియోగిస్తున్నామని పేర్కొన్నారు. షిర్డీ సాయి ఆలయాల్లో ఆగమ శాస్త్రాల ప్రకారం పూజా విధానాలు జరగవని కూడా అభిప్రాయపడ్డారు. షిర్డీ సాయిబాబా అంశం గతంలోనూ వివాదాలకు కేంద్రబిందువైంది. సాయిబాబాను హిందూ దేవతలతో సమానంగా ఆరాధించాలా వద్దా అనే అంశంపై పీఠాధిపతులు, హిందూ మత సంస్థలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసిన సందర్భాలు ఉన్నాయి. మరోవైపు దేశవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు షిర్డీ సాయిబాబాను విశ్వసిస్తూ పూజిస్తుండటంతో ఈ అంశం తరచూ చర్చనీయాంశంగా మారుతోంది. ఇదిలా ఉండగా, శ్రీవాణి నిధులతో ఆలయాల నిర్మాణ కార్యక్రమాన్ని ప్రభుత్వం మరింత విస్తరించనున్నట్లు మంత్రి వెల్లడించారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరు టిడ్కో కాలనీలో తొలి ఆలయ నిర్మాణాన్ని జూలైలో ప్రారంభిస్తామని తెలిపారు. దేవాదాయ శాఖ రెండేళ్ల ప్రగతి నివేదికను వివరిస్తూ పలు సంక్షేమ కార్యక్రమాలను కూడా మంత్రి ప్రస్తావించారు. ధూపదీప నైవేద్య పథకం కింద అర్హత కలిగిన ఆలయాల బ్యాంకు ఖాతాల్లో ప్రతి నెల రూ.10 వేల చొప్పున జమ చేస్తున్నామని చెప్పారు. ఆలయాల పునర్నిర్మాణం కోసం 'సర్వ శ్రేయోనిధి' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. అంతేకాకుండా షిరిడీ సాయి భక్తులు పెద్ద సంఖ్యలో ఉన్నారని, వారి ద్వారా పోగవుతున్న విరాళాలతోనే షిరిడీ సాయి ఆలయాలు ఆశించిన దానికంటే కూడా అదికంగానే విస్తరిస్తున్నాయని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో షిరిడీ సాయి ఆలయాలకు శ్రీవాణి నిధులు తీసుకోవాల్సిన అవసరం ఎంతమాత్రం లేదని ఆయన తెలిపారు

# చీలిక దిశగా సమాజ్ వాదీ పార్టీ

లక్నో, జూన్ 23, తృణమూల్ కాంగ్రెస్ లో చీలికలు, శివసేన ఉద్ధవ్ వర్గంలో చీలికలు.. తాజాగా మరో పార్టీ కూడా చీలిక దిశగా ప్రయాణిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. అదే సమాజ్ వాదీ పార్టీ. యూపీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ వార్త పెద్ద సంచలనం రేపుతోంది. సమాజ్ వాదీ ఎంపీలంతా బీజేపీ వైపు చూస్తున్నట్లు మంత్రి ఓం ప్రకాశ్ రాజ్ భర్ పెద్ద బాంబు పేల్చారు. దీంతో దేశ రాజకీయాలు ఆసక్తిగా మారాయి. సమాజ్ వాదీ పార్టీలో భారీ చీలిక తప్పదని, ఆ పార్టీకి చెందిన పలువురు నేతలు ఇప్పటికే బీజేపీ వైపు వెళ్లేందుకు సిద్ధంగా వున్నారంటూ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. మహారాష్ట్రపైనే దృష్టి పెట్టొద్దని, ఇప్పుడు యూపీ వంతు వచ్చిందంటూ వ్యాఖ్యానించారు. ఎవరైనా కొనుగోలు కావడానికి సిద్ధంగా వుంటేనే వారిని ఎవరైనా కొనుగోలు చేస్తారు. మహారాష్ట్ర గురించే కాకుండా యూపీ పై కూడా దృష్టి నిలపాలని మంత్రి అందులో పేర్కొన్నారు. సమాజ్‌వాదీ పార్టీ సీనియర్ నాయకుడు, అఖిలేష్ యాదవ్ బాబాయి అయిన రామ్ గోపాల్ యాదవ్ ఇటీవల కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసి ఒక లేఖను అందజేశారని, ఆ లేఖ పార్టీలోని ఒక వర్గం బీజేపీలో చేరడానికి సిద్ధంగా ఉందనే సంకేతాన్ని ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. అయితే, ఈ విషయంపై సమాజ్‌వాదీ పార్టీ లేదా బీజేపీ నుండి ఎటువంటి స్పష్టతా రాలేదు. తృణమూల్ కాంగ్రెస్ లేదా శివసేన లో జరిగినట్లుగా, ఉత్తరప్రదేశ్‌లోని ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన సమాజ్‌వాదీ పార్టీలో ప్రస్తుతం చీలిక వచ్చే అవకాశం లేదని అక్కడి రాజకీయ పరిశీలకులు మరియు విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, ఇటీవల కొన్ని అంతర్గత విభేదాలు మాత్రం వున్నట్లు సమాచారం. 027 ఎన్నికలకు ముందు టికెట్ల కేటాయింపు విషయంలో కొందరు నాయకుల మధ్య అసంతృప్తి తలెత్తే అవకాశం ఉందని, ఇది పార్టీ మరియు అఖిలేష్ ప్రణాళికలకు విఘాతం కలిగించవచ్చని వారు భావిస్తున్నారు. గత రాజ్యసభ ఎన్నికల్లో జరిగిన క్రాస్-వోటింగ్ ఉదంతాలతో కూడా పరిశీలకులు దీనిని ముడిపెడుతున్నారు. క్షణమే చీలిక వచ్చే సూచనలేవీ కనిపించనప్పటికీ, రాజ్‌భర్ చేసిన వ్యాఖ్యలు మాత్రం ఖచ్చితంగా ఒక రకమైన ప్రకంపనలను రేకెత్తించాయి. ఏది ఏమైనా, రాజకీయాల్లో ఏం జరుగుతుందో అంచనా వేయడం కష్టం; ఎప్పుడు మిత్రులు అకస్మాత్తుగా శత్రువులుగా మారుతారో, లేదా ఎప్పుడు చిరకాల రాజకీయ ప్రత్యర్థులు ఊహించని విధంగా మిత్రులుగా మారతారో ఎవరూ చెప్పలేంఅయితే, ఒకవేళ ఎస్పీలో చీలిక ఏర్పడితే, దాని ప్రభావం ప్రధానంగా వచ్చే ఏడాది?అంటే 2027లో?జరగనున్న అసెంబ్లీ ఎన్నికలపై పడుతుంది. అంతేకాకుండా, పార్లమెంటరీ సమీకరణాలు కూడా మారవచ్చు. ప్రస్తుతం రాజ్యసభలో ఎస్పీ ప్రధాన ప్రతిపక్ష పార్టీలలో ఒకటిగా ఉంది, అలాగే రామ్ గోపాల్ యాదవ్ ఆ పార్టీకి చెందిన ప్రముఖ వ్యక్తి మరియు బలమైన గొంతుకగా ఉన్నారు. రాజ్యసభలో సమాజ్‌వాదీ పార్టీకి మొత్తం నలుగురు ఎంపీలు ఉన్నారు. ఒకవేళ పెద్ద సంఖ్యలో రాజ్యసభ ఎంపీలు పార్టీ మారితే, సభలో ప్రతిపక్షం బలహీనపడి, ప్రభుత్వం తన బిల్లులను సులభంగా ఆమోదించుకునే అవకాశం ఏర్పడుతుంది.

# కూటమిలో 'మెగా' చేరికల మాస్టర్ ప్లాన్?

విజయవాడ, జూన్ 23, ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాలు కొత్త మలుపు తిరుగుతున్నాయి. నియోజకవర్గాల పునర్విభజన ఖాయమనే సంకేతాలు ఢిల్లీ సర్కిల్స్ నుండి బలంగా వస్తుండటంతో.. కూటమి పార్టీలు ఇప్పటి నుంచే ఒక పక్కా ప్లాన్ ప్రకారం అడుగులు వేస్తున్నాయి. భవిష్యత్తులో పెరగబోయే సీట్ల సర్దుబాటు, ఏ ఏ స్థానాలు ఏ ఏ పార్టీలకు దక్కవచ్చనే ముందస్తు అంచనాలతో.. అత్యంత సెలెక్టివ్‌గా, క్షేత్రస్థాయిలో గెలుపు గుర్రాలైన నేతలను మాత్రమే కూటమిలోకి చేర్చుకునేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు పొలిటికల్ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది.

మాస్టర్ ప్లాన్‌లో భాగంగానే జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ 14 మంది సీనియర్ సభ్యులతో జాయినింగ్స్ కమిటీ ని ఏర్పాటు చేసినట్లు భావిస్తున్నారు. ఈ కమిటీ కేవలం సాధారణ చేరికల కోసం వేసింది కాదని.. పునర్విభజన తర్వాత జనసేన బలంగా పోటీ చేయగల స్థానాలను, అక్కడ ఎదురులేని లీడర్లను ముందే గుర్తించి రిజర్వ్ చేసుకోవడానికేనని క్లియర్ అవుతోంది. నియోజకవర్గాల సంఖ్య పెరిగినప్పుడు తమ్ముళ్ల మధ్య గానీ, కూటమి భాగస్వాముల మధ్య గానీ ఎలాంటి ఈగో క్లాషెస్ రాకుండా, క్లీన్ ఇమేజ్ ఉన్న నేతలను మాత్రమే ఫిల్టర్ చేసి పార్టీలోకి ఆహ్వానించే గురుతర బాధ్యతను పవన్ ఈ కమిటీకి అప్పగించారు. ఈ విడత కూటమి చేరికల్లో అత్యంత ఆసక్తికరమైన అంశం ఏంటంటే.. మహిళా నేతలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వబోతున్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలోను, ఇటీవలి కాలంలోనూ ప్రతిపక్ష నేతలు మహిళా ప్రజాప్రతినిధులపై, హోంమంత్రి అనిత వంటి వారిపై చేసిన వ్యక్తిత్వ హనన వ్యాఖ్యల పట్ల రాష్ట్రవ్యాప్తంగా మహిళా లోకంలో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఈ కారణంగాచ దువుకున్న, క్లీన్ ఇమేజ్ ఉండి, సమాజంలో గుర్తింపు ఉన్న మహిళా లీడర్లను, విద్యావం తులను పెద్ద ఎత్తున కూటమి వైపు ఆకర్షిం చడంద్వారామహిళాఓట్‌బ్యాంక్‌ను శాశ్వతంగా తమవైపుతిప్పుకోవాలని చంద్రబాబు-పవన్-బీజేపీ త్రయం వ్యూహం రచిస్తోంది .వైఎస్సార్‌సీపీ నుండి బయటకు రావాలని చూస్తున్న కీలక మహిళా నేతలకు, సీనియర్ నేతల కుటుంబసభ్యులకు, సామాజి కవేత్తలకు ఈ చేరికల కమిటీ ఒక రెడ్ కార్పెట్ కానుంది. భవిష్యత్తులో సీట్లు పెరిగినప్పుడు చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ల బిల్లు స్ఫూర్తిని కూడా పరిగణనలోకితీసుకుని, మహిళలకు మెరుగైన స్థానాలుకేటాయించవచ్చనే భరోసాను కూటమి ఇస్తోంది. ఓ వైపు సూపర్ సిక్స్ పథకాలతో మహిళలమనసుగెలుచు కుంటూనే, మరోవైపు రాజకీయంగానూ వారికి పెద్దపీట వేయడం ద్వారావైఎస్సార్‌సీపీని డిఫెన్స్‌లో పడేయాలనేది పక్కా స్కెచ్. నియోజకవర్గాల పునర్విభజన లెక్కలు..పవన్ కల్యాణ్ స్పెషల్ కమిటీ డైరెక్షన్ చూస్తుంటే,రాబోయేరోజుల్లోఏపీ రాజకీయాల్లో మహిళా శకం , సరికొత్తపొలిటికల్ ఈక్వేషన్స్ మొదలుకాబో తున్నాయని అనుకోవచ్చు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ కు తీవ్ర గాయాలు

అనకాపల్లి జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగింది. నక్కపల్లి, ఎం.ఆర్.ఓ.కార్యాలయం సమీపంలో ముందు వెళ్తున్న ట్రాక్టర్ ను కారు ఢీకొంది. ఘటన సమయంలో కారులో నలుగురు ప్రయాణీకులు వున్నారు. ఒక మహిళకు తీవ్ర గాయాలు అయ్యాయి. మరో ముగ్గురికి స్వల్ప గాయాలు అయ్యాయి. వారిని నక్కపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కారు వైజాగ్ నుండి రాజమండ్రి వెళ్తుండగా ఘటన జరిగింది. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కూలీలను కబళించిన ప్రమాదం.. టైరు పేలడంతో బోల్తాపడ్డ టాటా ఏస్, ముగ్గురు మృతి

రాజమహేంద్రవరం తూర్పుగోదావరి జిల్లాలో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రంగంపేట మండలం వడిశలేరు ? రంగంపేట మధ్య టాటా ఏస్ గూడ్స్ వాహనం టైరు పేలడంతో అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో ముగ్గురు కూలీలు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఎనిమిది మంది గాయపడ్డారు.

పోలీసుల వివరాల ప్రకారం, సామర్లకోట, పిఠాపురం ప్రాంతాలకు చెందిన కూలీలు బాపట్ల జిల్లా కొల్లూరులో రెడీమిక్స్ వాల్ నిర్మాణ పనులు పూర్తి చేసుకుని స్వగ్రామాలకు తిరిగి వస్తున్నారు. కూలీలతో పాటు నిర్మాణ సామగ్రిని కూడా వాహనంలో తరలిస్తుండగా ప్రమాదం సంభవించింది. మృతులను సామర్లకోటకు చెందిన మాసకపల్లి బాబు, మురమళ్ల రాజు, కాకాడ రాజుగా గుర్తించారు. ప్రమాదంలో గాయపడిన ఎనిమిది మందిని చికిత్స నిమిత్తం పెద్దాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి (జీజీహెచ్) పంపించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రాథమికంగా టైరు పేలడమే ప్రమాదానికి కారణమై ఉండొచ్చని భావిస్తున్నారు.

## పరవాడ పారిశ్రామిక వాటికలో అగ్ని ప్రమాదం నలుగురు మృతి

అనకాపల్లి జిల్లాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. పరవాడ మండలంలోని ఇండస్ట్రియల్ పార్క్ సమీపంలో ఉన్న దక్షిణ ఎనర్జీ కంపెనీలో భారీ అగ్నిప్రమా దం సంభవించింది. ప్రమాదం జరి గిన వెంటనే మంటలు వేగంగా వ్యాపించడంతో కార్మికులు భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనలో నలుగురు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారం అందు తోంది. ఘటనాస్థలికి అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# చంద్రబాబు సర్కార్ ప్రోగ్రెస్ రిపోర్ట్ - ఆ శాఖతో మొదలు

విజయవాడ, జూన్ 23, ఏపీలో రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న కూటమి సర్కార్ తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ రెండేళ్ల పాలనలో సాధించిన విజయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నిర్ణయించిన ప్రభుత్వం.. ఇందులో భాగంగా ప్రోగ్రెస్ రిపోర్టుల్ని విడుదల చేయబోతోంది. ఈ రెండేళ్లలో కీలకమైన 10 రంగాల్లో ఏం సాధించారన్న దానిపై ఈ నివేదికలు ఉండబోతున్నాయి. వీటిలో తొలి నివేదికను విద్యుత్ శాఖపై ఇవాళ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విడుదల చేస్తున్నారు. రాష్ట్రంలో రెండేళ్ల పాలన తర్వాత కూడా ప్రభుత్వ శాఖల పనితీరు విషయంలో ప్రజల్లో పూర్తి సంతృప్తి కనిపించడం లేదు. దీంతో ఆయా శాఖల్ని ఈ రెండేళ్లలో తామేం చేశారో చెప్పుకునేలా సీఎం చంద్రబాబు ఈ నివేదికల్ని విడుదల చేయిస్తున్నారు. వీటి ద్వారా ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన విజయాల్ని శాఖల వారీగా చెప్పుకునేందుకు వీలుంటుంది. కీలక మైన శాఖల నివేదికల్ని మాత్రం సీఎం చంద్రబాబు స్వయంగా విడుదల చేసే అవకాశం ఉంది. విద్యుత్ శాఖపై సమీక్షలో ఈ రెండేళ్లలో కరెంటు ఛార్జీలు పెంచకపోవడం, అప్పటికే ఉన్న ఛార్జీల్ని తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాలు, రాష్ట్రంలో విద్యుత్ సరఫరా తీరు, వ్యవసాయ విద్యుత్, ఇతర రంగాలకు ఇస్తున్న విద్యుత్ ను మెరుగుపర్చడం వంటి పలు అంశాల్ని ప్రస్తావిస్తున్నట్లు సమాచారం. ఈ నివేదికల విడుదల ద్వారా ప్రభుత్వంపై ప్రజల్లో సానుకూల స్పందన వస్తుందని చంద్రబాబు ఆశిస్తున్నారు. దీంతో ప్రోగ్రెస్ రిపోర్టుల విడుదల కార్యక్రమాన్ని సీరియస్ గా తీసుకోవాలని మంత్రులకు సీఎంవో నుంచి ఫోన్లు వెళ్లినట్లు తెలుస్తోంది.

## మామిడి రైతు ఆత్మహత్యాయత్నం

చిత్తూరు జిల్లా జైన్ ఫ్యాక్టరీలో మామిడి రైతు ఆత్మహత్యాహత్నం చేసాడు. ఒంటిపై డీజిల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేయడంతో తోటి రైతులు అడ్డుకున్నారు. బాధిత రైతు జీడీ నెల్లూరు మండలం బొమ్మవారిపల్లె చెందిన లోకేష్ నాయుడుగా గుర్తించారు. కళ్ళముందే అధికార పార్టీ నేతలు సిఫార్సుతో అడ్డదారుల్లో మామిడి లోడ్ ట్రాక్టర్లు జ్యూస్ ఫ్యాక్టరీలో దిగుమతి అంటూ రైతు ఆవేదన చెందాడు. నాలుగు రోజులుగా జ్యూస్ ఫ్యాక్టరీ ఎదుట పడిగాపులు కాస్తున్న టోకెన్ నంబర్ కేటాయించడం లేదని మండి పడుతున్నారు. ఈ నేపధ్యంలో జైన్ ఫ్యాక్టరీ వద్ద రైతులు ఆందోళన కు దిగారు. పంటను అమ్ముకోలేక మామిడి రైతులు అవస్థలు పడుతున్నారు. కనీస సదుపాయాలు లేక ట్రాక్టర్లలో, చెట్ల కింద తలదాచుకుంటు న్నారు. ఇదే అదునుగా జోరుగా లోనికి సిఫారసు ట్రాక్టర్లు వెళడంతో రైతులు మండి పడుతున్నారు. సదుపాయాలుకల్పించి, సిఫాం సులనుకట్టడిచేయాలనిడిమాండ్ చేస్తున్నారు.

### తిరుమల లో భక్తులకు టోకరా

తిరుమల తిరుమలలో బయటపడిన మరో ఘరానా మోసం బయటపడింది. దాదాపు ఆరవై మంది భక్తులు దళారీని నమ్మి మోసపోయారు. టీటీడీ ఉద్యోగుల సిఫార్సు లేఖల పేరుతో మోసం జరిగింది. సుప్రభాత సేవ ఇప్పిస్తామంటూ ఒక్కొక్కరి నుండి 6 వేలు వసూలు చేసారు. రూ.3 లక్షల 60 వేలు ఫోన్ ఫే ద్వారా భక్తులు పంపారు. గుంటూరు, హైదరాబాదు, కర్ణాటక నుండి వచ్చిన భక్తులను మోసం చేసిన దళారులు. దళారీ నిమ్మల శ్రీనివాసులు మధ్యాహ్నం నుండి ఫోన్ స్విచ్ఛ్ ఆఫ్ చేసుకున్నాడు. దాంతో అంత దూరం నుంచి వచ్చిన భక్తులు లబోదిబోమంటున్నారు. విజిలెన్స్, పోలీసు అధికారులు విచారిస్తున్నారు. .

### వాగులో పడిన కారు..ప్రయాణికులకు స్వల్ప గాయాలు

తిరువూరు ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం (మం) వినగడప-తోటమూల గ్రామాల మధ్య ధ్వంసమైన కట్టలేరు వాగుపై నుండి కారు కింద పడింది. అదుపుతప్పి వాగులో వ డ టం తో కా రు లో ని ప్ర య ాణి కు ల కు చిన్నపాటి గాయాలతోబయటపడ్డారు. స్థానిక ప్రజలు వెంటనేసహాయక చర్యలు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

# విజయ్ బాటలో కన్నడ నటుడు చేతన్

బెంగళూరు, జూన్ 23, కన్నడ చిత్రసీమలో విలక్షణ నటుడిగా రాణించి, సామాజిక ఉద్యమకారుడిగా గుర్తింపు తెచ్చుకున్న చేతన్ అహింసా ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. కర్ణాటకలోని సాంప్రదాయ పార్టీల అవినీతిపై సమరం ప్రకటిస్తూ.. రాబోయే 2028 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా సరికొత్త రాజకీయ పార్టీని స్థాపించారు. రాష్ట్రంలోని మొత్తం 224 నియోజక వర్గాల్లోనూ ఒంటరిగా అభ్యర్థులను నిలుపుతామని ప్రకటించిన ఆయన.. దశాబ్దాలుగా వెనుకబడిన ఉత్తర కర్ణాటక అభివృద్ధిని తమ ప్రధాన ఎజెండాగా మార్చుకున్నారు. గతంలో పలు సామాజిక పోరాటాల వల్ల అరెస్టులు, కేంద్ర ప్రభుత్వం ఓసీఐ హోదా రద్దు వంటి తీవ్ర సవాళ్లు ఎదుర్కొన్న చేతన్.. ఇప్పుడు ఏకంగా పొలిటికల్ పార్టీతో కాంగ్రెస్, బీజేపీ, జేడీఎస్ కూటములకు సవాల్ విసరడం సంచలనంగా మారింది కన్నడ చిత్ర పరిశ్రమలో విలక్షణ నటుడిగా గుర్తింపు తెచ్చుకుని, గత కొంతకాలంగా సామాజిక అంశాలపై నిరంతరం గళమెత్తుతున్న సామాజిక కార్యకర్త చేతన్ అహింసా.. తమిళనాడు సీఎం విజయ్ బాటలో నడుస్తున్నారు. ముఖ్యంగా ఆయనలాగే ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగు పెట్టారు. కర్ణాటకలో ప్రస్తుతం ఉన్న రాజకీయ సమీకరణాలను మార్చేందుకే తాను రాజకీయాల్లోకి వస్తున్నాని చెబుతూ.. సరికొత్త రాజకీయ పార్టీని ప్రకటించారు. అంతేకాకుండా రాబోయే 2028 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోని మొత్తం 224 అసెంబ్లీ నియోజక వర్గాల్లో పోటీ చేయబోతున్నట్లు ప్రకటించారు. తాను రాజకీయ పార్టీని ప్రకటించబోతున్నట్లు.. చేతన్ అహింసా ఎక్స్ వేదికగా అధికారికంగా ప్రకటించారు. "ప్రస్తుతం కర్ణాటకలో ఉన్న అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు అవినీతిలో కూరుకుపోయాయి. ప్రజా సమస్యలను పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. అందుకే కర్ణాటక 2028 ఎన్నికల కోసం మేము ఒక సరికొత్త అవినీతి రహిత రాజకీయ పార్టీని నిర్మిస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని స్థానాల్లోనూ ప్రజా పక్షాన నిలిచే అభ్యర్థులను నిలబెడతాం" అని ఆయన పేర్కొన్నారు. 'ఆ దినగలు', 'మైనా' వంటి విజయవంతమైన చిత్రాలతో కన్నడ ప్రేక్షకులకు దగ్గరైన చేతన్.. గత కొన్నేళ్లుగా సినిమాల కంటే సామాజిక ఉద్యమాల్లోనే ఎక్కువగా కనిపిస్తున్నారు. కుల వివక్ష, సామాజిక న్యాయం, రాజ్యాంగ హక్కులు, వాక్ స్వాతంత్ర్యం వంటి అంశాలపై ఆయన నిరంతరం పోరాడుతున్నారు. చేతన్ అహింసా స్థాపించబోయే ఈ నూతన పార్టీ ప్రధానంగా 'ఉత్తర కర్ణాటక' ప్రాంతంపై ప్రత్యేక దృష్టి సారించనుంది. మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక పెట్టుబడులు, ఉపాధి అవకాశాల కల్పనలో దశాబ్దాలుగా ఈ ప్రాంతం తీవ్ర వివక్షకు గురవుతోందని, దక్షిణ జిల్లాలతో పోలిస్తే ఉత్తర కర్ణాటక ఎంతో వెనుకబడి ఉందనే అసంతృప్తి స్థానికుల్లో బలంగా ఉంది. ఈ ప్రాంత ప్రజల గొంతుకగా నిలిచి, వారి హక్కుల సాధన కోసం తమ పార్టీ అగ్ర ప్రాధాన్యత ఇస్తుందని చేతన్ వివరించారు. కర్ణాటక రాజకీయాల్లో కాంగ్రెస్, బీజేపీ, జేడీఎస్ వంటి దిగ్గజ పార్టీలకు ప్రత్యామ్నాయంగా ఎదిగేందుకు గతంలో చాలామంది ప్రముఖులు ప్రయత్నించినప్పటికీ.. ఆ ప్రయత్నాలు పెద్దగా సఫలం కాలేదు. ఈ నేపథ్యంలో చేతన్ అహింసా అడుగులు ఏ మేరకు ప్రభావం చూపుతాయనేది ఆసక్తికరంగా మారింది. సామాజిక అంశాలపై చేతన్ చేసే వ్యాఖ్యలు ఆయన్ను పలుమార్లు వివాదాల్లోకి నెట్టాయి. 2021లో బ్రాహ్మణత్వానికి వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యల కారణంగా ఆయన అరెస్ట్ అయ్యారు. ఆ తర్వాత 2022లో కర్ణాటకలో తీవ్ర దుమారం రేపిన హిజాబ్ వివాదం సమయంలో హైకోర్టు న్యాయమూర్తిపై సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టినందుకు గానూ పోలీసులు ఆయనను రెండోసారి అదుపులోకి తీసుకున్నారు. ఈ వివాదాల తీవ్రత కారణంగా 2023లో కేంద్ర ప్రభుత్వం ఆయనపై 'దేశ వ్యతిరేక కార్యకలాపాల' ఆరోపణలు మోపుతూ.. ఆయనకు ఉన్న ఓవర్సీస్ సిటిజన్ షిప్ ఆఫ్ ఇండియా (ఓసీఐ) హోదాను రద్దు చేసింది. అయితే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని చేతన్ కోర్టులో సవాలు చేశారు. ప్రభుత్వం తన అసమ్మతి గొంతును నొక్కేందుకే రాజకీయ ప్రేరేపితంగా ఈ చర్యకు పాల్పడిందని ఆయన గట్టిగా వాదిస్తున్నారు. ఈ అన్ని ఆటంకాలను ఎదుర్కొంటూనే.. ఇప్పుడు ఏకంగా పొలిటికల్ పార్టీ స్థాపించి ఎన్నికల బరిలోకి దిగుతుండటంతో కన్నడనాట రాజకీయ వేడి ఒక్కసారిగా రాజుకుంది. కన్న2017లో విలక్షణ నటుడు ఉపేంద్ర సైతం రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా సరికొత్త రాజకీయ పార్టీని కూడా ప్రకటించారు.

# ట్రెండింగ్ లో సైకిల్ ప్రెసిడెంట్

తిరువనంతపురం జూన్ 23, సాధారణంగా చిన్న పదవి దక్కినా ప్రజాప్రతినిధులు లగ్జరీ కార్లు, ప్రొటోకాల్స్ కోసం పాకులాడుతుంటారు. కానీ కేరళలో ఒక స్థానిక సంస్థల నేత అధికారుల అహంకారానికి, ఏకపక్ష నిర్ణయాలకు వ్యతిరేకంగా అత్యంత సాదాసీదాగా నిరసన తెలిపి వార్తల్లో నిలిచారు. కొల్లాం జిల్లాలోని ఆదిచ్చనల్లూర్ గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్, సీపీఐ నాయకుడు జినోజీ ఎడ్వర్డ్.. ఒక ప్రతిష్టాత్మక ప్రభుత్వ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఏకంగా 30 కిలోమీటర్లు సైకిల్ తొక్కుకుంటూ వెళ్లారు. పంచాయతీ సెక్రటరీ ఆయనకు అధికారిక వాహనాన్ని నిరాకరించడమే ఇందుకు కారణం. అధికారుల తీరుపై ధిక్కార స్వరం వినిపిస్తూ.. సైకిల్ పైనే ఘటనా స్థలానికి చేరుకున్న ఆయన్ను చూసి అక్కడి వారు ఆశ్చర్యపోయారు.ఈ వినూత్న నిరసన వెనుక ఓ పెద్ద కథే ఉంది. జినోజీ ఎడ్వర్డ్ ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డు పరిధిలో ఒక తారు మిక్సింగ్ ప్లాంట్ నడుస్తోంది. దీనివల్ల స్థానికులకు ఇబ్బందులు తలెత్తుతుండటంతో ప్రెసిడెంట్‌తో పాటు మరో 21 మంది ఎన్నికైన బోర్డు సభ్యులు సదరు ప్లాంట్‌కు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టారు. దీంతో ప్రజాభిప్రాయానికి విలువనిస్తూ పంచాయతీ తరపున సదరు కంపెనీకి 'స్టాప్ మెమో' జారీ చేయాల్సిందిగా పంచాయతీ సెక్రటరీ ఫ్లోసీ లాస్‌ను బోర్డు ఆదేశించింది. అయితే ఈ వ్యవహారంలో ప్రజాప్రతినిధుల నిర్ణయం నచ్చని సెక్రటరీ.. తనపై కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ఈ అధికారిక కారును నిరాకరించారని ప్రెసిడెంట్ జినోజీ ఆరోపించారు.ఫోర్ట్ కొల్లాం చర్చి వేదికగా కేరళ రాష్ట్ర మంత్రి బిందు మిత్రా, కొల్లాం మేయర్ ఏకే హఫీజ్ ముఖ్య అతిథులుగా ఒక ఉన్నత స్థాయి ప్రభుత్వ కార్యక్రమం ఏర్పాటైంది. ఈ కార్యక్రమానికి పంచాయతీ ప్రెసిడెంట్ హోదాలో జినోజీ వెళ్లాల్సి ఉంది. అయితే ఇది అధికారిక కార్యక్రమం కాదంటూ సెక్రటరీ కారు ఇచ్చేందుకు నిరాకరించారు. దీంతో వెనక్కి తగ్గని జినోజీ.. తన సైకిల్‌ను బయటకు తీశారు. ఆదిచ్చనల్లూర్ నుండి కొల్లాం వరకు సుమారు 15 కిలో మీటర్లు సైకిల్ తొక్కుకుంటూ సభా ప్రాంగణానికి చేరుకున్నారు. అనంతరం కార్యక్రమం ముగిశాక మళ్లీ అంతే దూరం సైకిల్‌పైనే వెనక్కి వెళ్లారు.

మంత్రికి ఫిర్యాదు.. చర్యలకు డిమాండ్!

కార్యక్రమ వేదికపైనే ఉన్న రాష్ట్ర మంత్రి బిందు కృష్ణకు జినోజీ ఎడ్వర్డ్ ఈ ఉదంతంపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, ప్రజాప్రతినిధులను కించపరుస్తున్న పంచాయతీ సెక్రటరీ ఫ్లోసీ లాస్‌పై తక్షణమే శాఖాపరమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై సెక్రటరీ స్పందన ఇంకా తెలియాల్సి ఉన్నప్పటికీ.. కేరళలో ప్రజాప్రతినిధులకు, అధికార యంత్రాంగానికి మధ్య ఉన్న అంతర్గత ఈగోల పోరును ఈ ఘటన మరోసారి బహిర్గతం చేసింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ 'సైకిల్ ప్రెసిడెంట్' ఫోటోలు విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి.

# రంగు రంగుల కాగితాలతో హైదరాబాద్‌లో జనాభా లెక్కలు

హైదరాబాద్, జూన్ 23, సాంకేతిక పరిజ్ఞానం లేని కాలంలోనే హైదరాబాద్ సంస్థానం జనాభా గణనలో సరికొత్త రికార్డు సృష్టించింది. 1901 నాటి నిజాం రాజ్యంలో కంప్యూటర్లు, కాలిక్యులేటర్లు లేకుండానే కేవలం రంగుల కాగితాలు, ప్రత్యేక చిహ్నాల సాయంతో జనాభాను అత్యంత ఖచ్చితంగా లెక్కించారు.

అంతకుముందున్న సంక్లిష్ట 'టాలీ మార్కుల' పద్ధతికి స్వస్తి పలికి.. జర్మనీకి చెందిన బవేరియన్ విధానాన్ని స్థానిక అవసరాలకు అనుగుణంగా మార్చి ఈ ప్రయోగం చేశారు. నాటి సెన్సస్ అధిపతి మీర్జా మెహదీ ఖాన్ నేతృత్వంలో సాగిన ఈ వినూత్న ప్రక్రియ ఇప్పటికీ దేశ చరిత్రలో ప్రత్యేకంగానే నిలిచింది.ఆధునిక సాంకేతికత, కంప్యూటర్లు, కాలిక్యులేటర్లు అందుబాటులోకి రాకముందు.. అదీ నూట ఇరవై ఏళ్లకు పైగా సుదీర్ఘ కాలం క్రితమే హైదరాబాద్ సంస్థానంలో అత్యంత పారదర్శకమైన, వేగవంతమైన పద్ధతిలో జనాభా గణన జరిగిందన్న విషయం మీకు తెలుసా? 1901లో నిజాం పరిపాలన సాగుతున్న కాలంలో.. అప్పటి జనాభా లెక్కల అధికారులు కేవలం రంగు రంగుల కాగితపు స్లిప్పులు, ప్రత్యేక శారీరక, సామాజిక గుర్తులను ఉపయోగించి సమగ్ర జనాభాను లెక్కించారు. నాటి హైదరాబాద్ సంస్థానంలో జరిగిన రెండో జనాభా గణనలో ప్రవేశపెట్టిన ఈ వినూత్న పద్ధతికి సంబంధించిన పలు ఆసక్తికరమైన చారిత్రాత్మక విశేషాలు ఆర్కైవ్స్ రికార్డుల ద్వారా వెలుగులోకి వచ్చాయి. ఆ పూర్తి వివరాలు మీకోసం.నిజాం రాజ్యంలో.. ముఖ్యంగా 1891 సమయంలో మొదటిసారి జనాభా గణన నిర్వహించినప్పుడు.. వ్యక్తుల వివరాలను నమోదు చేయడానికి కాగితాలను వాడేవారు. ముఖ్యంగా ఇందుకోసం ఆ కాగితాలపై గీతలు గీయడం అనే సాంప్రదాయ పద్ధతిని వాడేవారు. అయితే ఈ ప్రక్రియ చాలా సమయం తీసుకోవడమే కాకుండా, శ్రమతో కూడుకున్నదిగా, తప్పులు దొర్లడానికి ఆస్కారం ఉన్నదిగా ఉండేది. దీంతో నాటి ప్రముఖ గణాంక నిపుణులు ఈ పాత పద్ధతి పట్ల పెదవి విరిచారు. దీనిని అధిగమించడానికి హైదరాబాద్ సెన్సస్ ఆపరేషన్స్ అధిపతిగా ఉన్న 'మీర్జా మెహదీ ఖాన్' సరికొత్త ఆలోచన చేశారు. 1871లో జర్మనీలోని 'బవేరియన్ జనాభా గణన'లో విజయవంతంగా ఉపయోగించిన కాగితపు స్లిప్పుల విధానాన్ని ఆయన అధ్యయనం చేశారు.

ఆ విదేశీ పద్ధతిని భారతదేశ పరిస్థితులకు, స్థానిక అవసరాలకు అనుగుణంగా మార్చి.. మరింత సులభతరంగా మార్పులు చేసి 1901 జనాభా లెక్కింపులో ప్రవేశ పెట్టారుఈ సరికొత్త విధానంలో భాగంగా గణన అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి అక్కడి నివాసితుల మతం ఆధారంగా వేర్వేరు రంగుల కాగితపు స్లిప్పులను పంపిణీ చేసేవారు. హిందువులను లెక్కించేందుకు గోధుమ రంగు స్లిప్పులు, ముస్లింలను గుర్తించేందుకు ఆకు పచ్చ రంగు స్లిప్పులను, క్రైస్తవుల కోసం గులాబీ రంగు స్లిప్పులను, జైనుల జనాభాను లెక్కించేందుకు నీలం రంగు స్లిప్పులను ఉపయోగించారు. ఇతర మతాలు, విశ్వాసాల వారి కోసం తెలుపు రంగు స్లిప్పులను కేటాయించారు.కేవలం మతాన్నే కాకుండా సదరు వ్యక్తి లింగం, వైవాహిక స్థితిని కూడా సులభంగా తెలుసుకునేందుకు ఈ స్లిప్పులపై ప్రత్యేక రేఖాచిత్రాలు, ముద్రణ గుర్తులను ముద్రించారు.

పురుషులు, మహిళలు, అవివాహితులు, వివాహితులు, వితంతువులను గుర్తించడానికి వేర్వేరు మార్కింగ్‌లు ఉండేవి. సమాచారం సేకరించిన అనంతరం, ఆ స్లిప్పులను వివిధ రంగులు, చిహ్నాల వారీగా వేరు చేసి లెక్కించేవారు. దీనివల్ల సంస్థానంలోని జనాభా మిశ్రమం, స్త్రీ-పురుష నిష్పత్తి లాంటి కీలక గణాంకాలు చాలా ఖచ్చితంగా వెల్లడి అయ్యాయి.మీర్జా మెహదీ ఖాన్ తన అధికారిక నివేదిక 'సెన్సస్ ఆఫ్ ఇండియా 1901 (వాల్యూమ్ చీచీఎఐ - హైదరాబాద్)' లో పేర్కొన్నట్లుగా.. ఈ మోడిఫైడ్ బవేరియన్ విధానం హైదరాబాద్‌లో అద్భుత ఫలితాలను ఇచ్చింది. పాత పద్ధతితో పోలిస్తే ఈ రంగుల కాగితాల లెక్కింపు వల్ల సమయం, శ్రమ, ప్రభుత్వ ధనం భారీగా ఆదా అయ్యాయి. అత్యంత ఖచ్చితమైన సమాచారాన్ని తక్కువ ఖర్చుతో క్రోడీకరించడంలో నిజాం రాచరిక రాష్ట్రం సాధించిన ఈ ప్రయోగం నాటి భారతదేశ జనాభా గణన చరిత్రలోనే ఒక గొప్ప మైలురాయిగా నిలిచిపోయింది.

# అద్దె వద్దు... సొంతం ముద్దు

హైదరాబాద్, జూన్ 23, హైదరాబాద్ ఐటీ కారిడార్‌లో గడిచిన కొన్ని నెలలుగా నివాస గృహాల అద్దెలు ఊహించని రీతిలో పెరిగిపోవడం సగటు ఉద్యోగులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. కరోనా తర్వాతి పరిణామాల్లో వర్క్ ఫ్రమ్ హోమ్ పూర్తిగా ముగిసిపోవడం, గ్లోబల్ కంపెనీలన్నీ ఉద్యోగులను ఆఫీసులకు రప్పించడంతో పశ్చిమ హైదరాబాద్ పరిధిలోని గచ్చిబౌలి, మణికొండ, కొండాపూర్, మాదాపూర్, తెల్లాపూర్ వంటి పరిసర ప్రాంతాల్లో ఫ్లాట్ల కొరత ఏర్పడింది. దీనిని ఆసరాగా చేసుకుని ఓనర్లు అద్దెలను భారీగా పెంచేశారు. సాధారణ 2 ఃఊఐ, 3 ఃఊఐ ఫ్లాట్ల అద్దెలు కూడా ఏకంగా నెలకు 40,000 నుండి 60,000 వరకు పలుకుతుండటంతో ఐటీ శ్రేణులు ప్రత్యామ్నాయాల వైపు చూస్తున్నాయి.ప్రతి నెలా అంత భారీ మొత్తంలో అద్దెలు కట్టి యజమానుల జేబులు నింపే కంటే.. కొద్దిగా డౌన్ పేమెంట్ సర్దుబాటు చేసుకుని, ఆ మొత్తాన్ని బ్యాంకు ఈఎంఐ గా మార్చుకోవడమే ఉత్తమమనే ధోరణి ఐటీ ఉద్యోగుల్లో స్పష్టంగా పెరిగినట్లు ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. నెలకు 50,000 అద్దె రూపంలో చెల్లిస్తే ఐదేళ్ల తర్వాత మన చేతిలో ఏమీ మిగలదు.. అదే మొత్తాన్ని హోమ్ లోన్ ఈఎంఐగా చెల్లిస్తే దీర్ఘకాలంలో ఒక సొంత ఆస్తి సమకూరుతుంది అనే ఆర్థిక స్పృహ కొత్త తరం టెక్కీల్లో బలంగా కనిపిస్తోంది.ఈ మారిన మైండ్ సెట్ కారణంగా ఐటీ కారిడార్ చుట్టుపక్కల శరవేగంగా అభివృద్ధి చెందుతున్న సరికొత్త లొకేషన్లలో ఫ్లాట్ల విక్రయాలు ఒక్కసారిగా పుంజుకున్నాయి. తెల్లాపూర్, అమీన్‌పూర్, పటాన్‌చెరు, కొల్లూరు , నార్సింగి, గండిపేట పరిసర ప్రాంతాల్లో బడ్జెట్ అపార్ట్‌మెంట్లతో పాటు లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీలు, సెమీ-గ్రేడెడ్ విల్లా ప్రాజెక్టుల వైపు ఐటీ నిపుణులు మొగ్గు చూపుతున్నారు. బ్యాంకులు కూడా ఐటీ ఉద్యోగుల జీతాల ప్రొఫైల్‌ను బట్టి సులభంగానే 80 నుండి 90 శాతం వరకు గృహ రుణాలు మంజూరు చేస్తుండటం ఈ కొనుగోళ్ల జోరుకు మరింత ఊపునిస్తోంది.హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో హైడ్రా యాక్షన్ తదితర పరిణామాల తర్వాత ప్రస్తుతం కేవలం క్లియర్ టైటిల్స్, రేరా అనుమతులు ఉన్న ప్రాజెక్టులకే డిమాండ్ ఉంటోంది. నివాస గృహాల విలువ ఏటా స్థిరంగా పెరుగుతుండటం, హైదరాబాద్ ఐటీ రంగ భవిష్యత్తుపై నమ్మకం ఉండటంతో.. అద్దె ఇళ్ల ఇబ్బందుల కంటే సొంత ఫ్లాట్ కొనుగోలు వైపే ఎక్కువ మంది మొగ్గు చూపుతున్నారు. ఈ ట్రెండ్ ఇలాగే కొనసాగితే రాబోయే రెండు మూడు త్రైమాసికాల్లో నివాస ఇళ్ల అమ్మకాలు మరిన్ని సరికొత్త రికార్డులను సృష్టించడం ఖాయమని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# బీజేపీ నేతలకు ఏమైంది

హైదరాబాద్, జూన్ 23, ఒక్క విమర్శకు సరైన సమాధానం లభించడం లేదు. కనీసం ఆత్మరక్షణకు కూడా పాల్పడే అవకాశం కూడా కనిపించడం లేదు. అంత వీక్ అయిపోయారా.. గట్టిగా వాయిస్ కూడా వినిపించలేకపోతున్నారా.. ఇలా ఎందుకు ఉండిపోతున్నారు.. ఇలా ఎందుకు అయిపోతున్నారు.. ఇదిగో ఇలానే సాగుతోంది నంలో ఒక టాక్ బలంగా నడుస్తోంది. దక్షిణాదిన బీజేపీకి వ్యూహం లేదు హవా లేదని అంటున్నారు. 10 మందిలో ఆరు ఏడుగురు ఇదే చెప్తారు. కర్ణాటకలో తప్పితే బీజేపీ ఎక్కడ బలంగా లేదు. కర్నాటకలో వచ్చిన అధికారం నిలుపుకోవడం లేదు. తమిళనాడులో బీజేపీకి మొదటి నుంచి వ్యతిరేకత ఉంది. కానీ అన్నామలై వచ్చాక ఆ ముద్రను చెరిపేసి కొంత వరకూ సక్సెస్ అయ్యారు. చివరకు ఆయనే బీజేపీ నుంచి వెళ్లిపోవడంతో అక్కడా వ్యూహం బెడిసికొట్టింది..ఇక ఏపీలో సొంతంగా బలపడే వ్యూహమే అక్కడ లేదు. టీడీపీతో కలిసే పోటీచేస్తు గెలుస్తున్నారు. ప్రత్యేక హోదా విషయంలో బీజేపీ వ్యతిరేకత బలపడింది. రాజ్యసభలో మద్దతు కోసం జగన్ ను చేరదీసి పొందారని జనంలో భావన ఉంది. బీజేపీ కి ఆంధ్రాలో బలం లేకపోగా వ్యూహం కూడా లేకపోయింది.కేరళలో బీజేపీ వ్యూహం సక్సెస్ అయ్యింది. రాజీవ్ చంద్రశేఖర్ లాంటి నాయకుడిని బీజేపీ ఎంపిక చేయడం కమలం పార్టీకి బలంగా మారింది. తెలంగాణలో ఏర్పడిన దాంట్లో కూడా బీజేపీకి వాటా ఉందని సుష్మ స్వరాజ్ చెప్పడం.. తెలంగాణ ప్రజలు ఆదరించడం జరిగింది. తెలంగాణలో దీనివల్ల ఒరిగిందేమీ లేదు. కేవలం మోడీ మీద అభిమానంతో పార్లమెంట్ ఎన్నికల్లో సీట్లు తెచ్చుకుంది. బండి సంజయ్ హయాంలోనే బీజేపీ తెలంగాణలో బలపడింది.. అనేక సీట్లు గెలిచింది కూడా. బండి సంజయ్ పాదయాత్ర ఆపించేసి బీజేపీ తప్పు చేసింది. అది కంటిన్యూ చేసి ఉంటే బీజేపీ బలపడేది. కానీ బండి సంజయ్ ను పక్కనపెట్టి తెలంగాణలో బీజేపీ మంచి అవకాశం కోల్పోయింది.బిజెపి నాయకుల గురించి తెలంగాణలో చర్చ.2024 ఎన్నికల్లో బిజెపితెలంగాణలో సత్తా చాటింది. ఏకంగా 8 స్థానాలు గెలుచుకుంది. ఈ స్థాయిలో స్థానాలు సాధించి.. రెండు సెంట్రల్ మినిస్టర్ పోస్టులు అందుకొని.. తిరుగులేని స్థితిలో ఉండాల్సిన కమలం పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఇలా ఇబ్బంది పడుతూ ఉండడం ఆవేదన కలిగిస్తోంది.. ముఖ్యంగా ఇటీవల కాలంలో మెట్రో లోన్ కు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేసిన ప్రశ్నలకు ఇంతవరకు కిషన్ రెడ్డి నుంచి సరైన స్థాయిలో సమాధానం లభించలేదు. మెట్రో కు సంబంధించి రుణం మంజూరు కాకపోవడానికి కిషన్ రెడ్డి నే కారణమని రేవంత్ ఆరోపిస్తున్నారు. ఇటీవల అనేక సందర్భాలలో రేవంత్ రెడ్డి కిషన్ రెడ్డి మీద విమర్శలు చేశారు. కిషన్ రెడ్డి ఏదో ఊకదంపుడు విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి.. అలా మాట్లాడుకుంటూ వెళ్లిపోయారు. అంతేతప్ప తెలంగాణ ముఖ్యమంత్రి విమర్శలకు గట్టిగా కౌంటర్ ఇవ్వలేకపోయారు.కిషన్ రెడ్డి మీద విమర్శలు వస్తే ఆయన మాత్రమే సమాధానం ఇవ్వాల్సిన పరిస్థితి.. కనీసం మిగతా ఎంపీలు గాని.. ఇతర నాయకులు గాని కిషన్ రెడ్డికి అనుకూలంగా మాట్లాడలేదు. రేవంత్ రెడ్డి తీరును విమర్శించలేదు. బిజెపి పార్టీ సోషల్ మీడియా కూడా అదే నిర్లక్ష్యంతో ఉంది. కనీసం వివరాలతో.. గణాంకాలతో కౌంటర్ ఇవ్వలేదు. బిజెపి నేతలు ఎవరికి వారే అన్నట్టుగా వ్యవహరిస్తున్న తీరుతో తెలంగాణ ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. 8 మంది ఎంపీలు ఉండి కనీసం.. గట్టిగా కౌంటర్ కూడా ఇవ్వలేరా అంటూ ప్రశ్నిస్తున్నారు.తెలంగాణ బిజెపి నేతల వ్యవహార శైలి ఎవరికి వారు అన్నట్టుగానే ఉంది. గతంలో బండి సంజయ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడుగా ఉన్నప్పుడు పరిస్థితి ఇలా ఉండేది కాదు. ఆయనను మార్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పరిస్థితి దారుణంగా మారిపోయింది. నేతలు ఎవరికి వారుగా వ్యవహరిస్తున్నారు. ఏదైనా ఆరోపణ వచ్చినప్పుడు లేదా విమర్శలు ఎదురైనప్పుడు సమిష్టిగా వాటికి కౌంటర్ ఇవ్వడం లేదు.. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో ప్రచారం చేయడంలో ఇక్కడి నాయకులు విఫలమయ్యారు అని చెప్పుకోవచ్చు.. అందువల్లే రేవంత్ రెడ్డి కిషన్ రెడ్డి మీద తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు.బండి సంజయ్ కొడుకు ఎపిసోడ్ లో కూడా బిజెపి నేతలు పెద్దగా స్పందించింది లేదు. పైగా కొంతమంది నాయకులు మీడియాకు లీకులు ఇచ్చినట్టు వార్తలు వచ్చాయి. దీనికి తోడు రేవంత్ రెడ్డి పదే పదే కిషన్ రెడ్డిని ఉద్దేశించి భారత రాష్ట్ర సమితికి బినామీ లాగా వ్యవహరిస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. ఈ ప్రశ్నకు తెలివిగా సమాధానం చెప్పడంలో కిషన్ రెడ్డి విఫలమవుతున్నారు.. అందువల్లే తెలంగాణ రాష్ట్రంలో బిజెపి స్థాయి రోజురోజుకు పడిపోతుంది. ఈటెల రాజేందర్ పెద్దగా కనిపించడం లేదు. డీకే అరుణ సైలెంట్ గా ఉండిపోయారు. బండి సంజయ్ కేవలం కరీంనగర్ పార్లమెంటు స్థానానికి మాత్రమే పరిమితమయ్యారు.. కిషన్ రెడ్డి అప్పుడప్పుడు తన మీద విమర్శలు వచ్చినప్పుడు విలేకరుల సమావేశం పెడుతూ వెళ్ళిపోతున్నారు. ధర్మపురి అరవింద్.. రఘునందన్ రావు.. ఇలా ఎవరి బౌండరీలో వారు ఉన్నారు. అందువల్లే రేవంత్ రెడ్డి తెలంగాణలో బిజెపిని చెడుగుడు ఆడుకుంటున్నారు.

# మెట్రో కష్టాలు ఇంతింతకాదయా

హైదరాబాద్, జూన్ 23, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్ మెట్రోను ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న విషయంలో ఆర్భాటంగా ప్రకటనలు చేస్తూ, తర్వాత కేంద్రం అడ్డుపడుతోందని ఆరోపిస్తున్నారు. ఇది రాజకీయ డైవర్షన్‌గా మారిందని విమర్శలు వస్తున్నాయి. అయితే వాస్తవాలు, ఆర్థిక సవాళ్లు, కేంద్ర?రాష్ట్ర సంబంధాలను పరిశీలిస్తే ఈ విషయం మరింత సంక్లిష్టంగా కనిపిస్తుందిహైదరాబాద్ మెట్రో ఫేజ్?1ను ఎల్అండ్‌టీ నిర్వహిస్తోంది. ఇది నష్టాల్లో ఉండటం, ఆర్థిక భారం కారణంగా లీజ్ వదులుకోవాలని నిర్ణయించింది. తెలంగాణ ప్రభుత్వం దీనిని స్వాధీనం చేసుకుని, హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ ద్వారా 100 శాతం ఈక్విటీని సొంతం చేసుకుంది. ఇందుకు సుమారు రూ.1,461 కోట్లు ఖర్చు అయింది. ఎల్అండ్‌టీకి చెల్లించాల్సిన బకాయిలు, రుణాలు క్లియర్ చేయడం ఈ టేకోవర్‌కు ముఖ్య కారణం. ఇది ఫేజ్?2 విస్తరణకు మార్గం సుగమం చేస్తుందని ప్రభుత్వం చెబుతోంది. అయితే ఎవరూ సూచించకుండానే టేకోవర్ చేశారని, రాజకీయ నేపథ్యం ఉందని విమర్శలు ఉన్నాయి.రూ.13,600 కోట్ల వరకు ఉన్న రుణాలు, ఇవి ఇంతకు ముందు బ్యాంకుల నుంచి 8.25% వడ్డీకి తీసుకున్నవి. ప్రభుత్వం ఇప్పుడు ఐఆర్ఎఫ్‌సీ (ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్) ద్వారా రీఫైనాన్సింగ్ చేయాలని చూస్తోంది. దీనిలో 4% వడ్డీకి జపాన్ నుంచి నిధులు వచ్చే అవకాశం ఉంది. కేంద్రం ఎఫ్ఆర్‌బీఎం (ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీ అండ్ బడ్జెట్ మేనేజ్‌మెంట్) నిబంధనల ప్రకారం రుణం తీసుకోవాలని సూచిస్తోంది. ఇలా చేస్తే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇంకా దెబ్బతింటుంది. ఉద్యోగుల జీతాలు, ఇతర అభివృద్ధి పనులకు నిధులు కొరత ఏర్పడవచ్చు. రాష్ట్ర హామీతో రుణం తీసుకుంటే అది రాష్ట్ర బడ్జెట్‌పై భారం అవుతుంది. ఇది టేకోవర్‌ను ఆర్థికంగా సవాలుగా మార్చింది.మెట్రో ఫేజ్?2 (సుమారు 123 కి.మీ.,రూ.38,595 కోట్లు) కోసం రేవంత్‌రెడ్డి కేంద్రం నుంచి నిధులు, ఆమోదాలు కోరుతున్నారు. ఇంతకు ముందు 50:50 భాగస్వామ్యంగా ఒప్పందం జరిగిందని చెబుతున్నారు. కానీ యూనియన్ మినిస్టర్ గిరి కిషన్ రెడ్డి అడ్డుపడుతున్నారని ఆరోపిస్తున్నారు.ఫేజ్?2కు నిధులు తీసుకురావడం ద్వారా టేకోవర్ బకాయిలు చెల్లించాలని రేవంత్ సర్కార్ భావిస్తోంది. కిషన్ రెడ్డి మాత్రం రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలు పాటించడం లేదు, ఆర్థిక బాధ్యతలు తీసుకోవడం లేదు అని ఆరోపిస్తున్నారు. వాదనలు వస్తున్నాయి. ఇది కేంద్ర?రాష్ట్ర రాజకీయాల్లో భాగమైంది.మెట్రో ఫేజ్?2 విస్తరణ ట్రాఫిక్ సమస్యలను తగ్గించవచ్చు. అయితే ఆర్థిక భారం, రుణాలు, కేంద్ర నిబంధనలు ఇది సులభం కాదని చూపిస్తున్నాయి. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం టేకోవర్‌ను గొప్ప విజయంగా చిత్రించి, తర్వాత కేంద్రం మీద బాధ్యత వేయడం రాజకీయ వ్యూహంగా కనిపిస్తోంది. అదే సమయంలో కిషన్‌రెడ్డి, కేంద్రం వైపు నుంచి రాష్ట్రం నిబంధనలు పాటించాలని, ఆర్థిక బాధ్యత తీసుకోవాలని ఒత్తిడి చేయడం సహజం. ఈ ప్రాజెక్టు కేంద్ర, రాష్ట్రాలు కలిసి చేయాల్సినది.

రాజకీయ ఆరోపణలు, డైవర్షన్‌లు పక్కన పెట్టి, ఆర్థిక వాస్తవాలు, ప్రజా ప్రయోజనం ఆధారంగా ముందుకు సాగాలి.

హైదరాబాద్ వంటి నగరానికి మెట్రో విస్తరణ అవసరం ఉంది, కానీ అది రాష్ట్ర ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీయకుండా జరగాలి.ఇలాంటి పెద్ద ప్రాజెక్టుల్లో రాజకీయాలు అనివార్యం. కానీ ప్రజలు ఫలితాలు చూడాలని కోరుకుంటారు.

మెట్రో విస్తరణ, మెరుగైన రవాణా. రెండు పక్షాలు సహకరించి, సమస్యలను పరిష్కరించుకోవాలి. అప్పుడే ఈ టేకోవర్ నిజమైన అభివృద్ధికి దారితీస్తుంది.

## ఇందిరమ్మ చీరల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే దానం



హైదరాబాద్ ఫిలింనగర్ గౌతమ్నగర్లో మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమంలో హైదరాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో ఈ నెల 25వ తేదీ నుంచి ప్రజలంతా తమ ఓట్లను కాపాడుకునేందుకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బీఎల్ఓలకు నిర్వహించే శిక్షణ కార్యక్రమాల్లో సభ్యులు పాల్గొని ఓటర్ల ధృవీకరణ ప్రక్రియను పరిశీలించాలని అన్నారు. ఎక్కడైనా లోపాలు కనిపిస్తే తమ దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకునేలా చూస్తామని తెలిపారు.

## పరవాడ ఫార్మాసిటీలో అగ్నిప్రమాదం అత్యంత విషాదకరం
## మంత్రి వాసంశెట్టి సుభాష్

అమరావతి పరవాడ ఫార్మాసిటీలో అగ్నిప్రమాదం అత్యంత విషాదకరమని మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఆదేశించారు. సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ప్రమాద కారణాలపై సమగ్ర విచారణకు ఆదేశాలు ఇచ్చారు. పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాల అమలులో రాజీ లేదు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం . బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది . కార్మికుల భద్రతే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తాని అన్నారు.

## మోసగించిన ఘటన పై ఇప్పటికే ఎ.ఎస్.ఐ. మురళిపై కేసు నమోదు

విజయనగరం పట్టణంకు చెందిన ఆకిర స్వాతిశ్రీ 2022 సం. జనవరి మాసంలో పూసపాటిరేగ పోలీసు స్టేషనులో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రస్తుతం పోలీసు కంట్రోల్ రూంలో ఎఎస్ఐగా పని చేస్తున్న బొండ మురళిపై చీటింగు కేసు గతంలోనే నమోదయ్యిందని, ఇప్పటికే అతడిపై శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు కూడా చేపట్టినట్లుగా జిల్లా పోలీసు కార్యాయం నుండి జూన్ 22న విడుదల చేసిన ఒక ప్రకనటలో తెలిపారు.విజయనగరం పట్టణంకు చెందిన ఆకిర స్వాతిశ్రీ తన బంధువు, ప్రస్తుతం పోలీసు కంట్రోల్ రూంలో ఎఎస్ఐగా పని చేస్తున్న బొండ మురళితో కుదిరిన అవగాహన ప్రకారం పూసపాటిరేగ మండలం కుమిలి రెవెన్యూ పరిధిలో సర్వే నం. 343/29ఎ లోగల తన పేరున గల 29.5 సెంట్లు భూమిని రిజిస్ట్రేషను చేయడం జరిగింది. ఈ వ్యవహారంలో ఎఎస్ఐ బొండ మురళి తనకు ఇవ్వాల్సిన పూర్తి నగదును ఇవ్వలేదని, తనను నమ్మించి, మోసగించి, తన స్వంత భూమిని రిజిస్ట్రేషను చేయించుకున్నాడని, బెదిరింపులకు పాల్పడుతున్నట్లుగా పూసపాటిరేగ పోలీసు స్టేషనులో 2022 సం. జనవరి మాసంలో ఆకిర స్వాతిశ్రీ ఫిర్యాదు చేయగా, అప్పటి పూసపాటిరేగ ఎస్ఐ ఆర్.జయంతి ఎఎస్ఐ బొండ మురళిపై చీటింగు కేసు నమోదు చేసారన్నారు. ఈ ఘటనలో ఎఎస్ఐ బొండ మురళిని అప్పటి జిల్లా పోలీసు అధికారి తాత్కాలికంగా విధుల నుండి తొలగించడంతోపాటు, శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు కూడా చేపట్టడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ వివాదం కోర్టు విచారణలో ఉందని జిల్లా పోలీసు కార్యాలయం నుండి విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎక్సైజ్ అధికారి ఆస్తులపై ఏసీబీ సోదాలు

నిజామాబాద్ ఎక్సజ్ అధికారి అవినీతి వ్యవహారంపై ఏసీబీ దృష్టిపెట్టింది. నిజామాబాద్ ఎక్సైజ్ సూపరింటెంట్ మల్లారెడ్డి నివాసాల్లో బంధువుల ఇళ్లలో కూడా ఏసీబీ సోదాలు చేపట్టింది. నిజామాబాద్ లోని కార్యాలయం, నివాసం, హైదరాబాద్ మచ్చబోల్లారంలో ఉన్న నివాసం సహా మొత్తం పదకొండు చోట్ల ఏసీబీ అధికారులు సిబ్బంది మంగళవారం ఉదయం నుండి సోదాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే భారీగా అక్రమాస్తులు ఉన్నట్లు గుర్తించినట్లు సమాచారం .

## భారతదేశ అసలు సిసలైన హీరో శ్యామాప్రసాద్ ముఖర్జీ:
## కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



హైదరాబాద్ కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ దేశం కోసం యుద్ధం చేయడానికి జన సంఘ్ కార్యకర్తలకు తుపాకీలిచ్చి పాకిస్తాన్ పై యుద్ధం చేయడానికి పంపిన వీరుడుపార్టీ, రాజకీయాల కంటే దేశమే ఫస్ట్ అని చాటి చెప్పిన గొప్ప నేత. దేశం కోసం ఆత్మ బలిదానం చేసుకున్న ఏకైక జాతీయ పార్టీ అధ్యక్షుడుశ్యామాప్రసాద్ ఆశయాలను అమలు చేస్తున్న మోదీ ప్రభుత్వం. 370 ఆర్టికల్ రద్దు,మేక్ ఇన్ ఇండియా,స్టార్టప్ ఇండియా ముఖర్జీ ఆకాంక్షలేదళారీ వ్యవస్థ లేకుండా లబ్దిదారులకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నాంకేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్. శ్యామాప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన కేంద్ర మంత్రి..భారతదేశ అసలు సిసలైన హీరో శ్యామాప్రసాద్ ముఖర్జీ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అభివర్ణించారు.దేశం కోసం యుద్ధం చేయడానికి సిద్దంగా ఉండాలని జన సంఘ్ కార్యకర్తలను పిలుపునివ్వడమే కాకుండా కార్యకర్తలకు తుపాకీలిచ్చి పాకిస్తాన్ పై యుద్ధం చేయడానికి పంపిన వీరుడని కొనియాడారు. పార్టీ, వ్యక్తులు, రాజకీయాల కంటే దేశమే ఫస్ట్ అని చాటి చెప్పిన గొప్ప నేత శ్యామాప్రసాద్ ముఖర్జీ అని, దేశం కోసం ఆత్మ బలిదానం చేసుకున్న ఏకైక జాతీయ పార్టీ అధ్యక్షులు,పార్లమెంట్ లో ఏకైక ప్రతిపక్ష నేత కూడా ఆయనేనని తెలిపారు. శ్యామాప్రసాద్ ముఖర్జీ ఆలోచనలను,ఆశయాలను, ఆకాంక్షలను బీజేపీ తూ.చ తప్పకుండా అమలు చేస్తోందని తెలిపారు.ముఖర్జీ ఆకాంక్షలకు అనుగుణంగా వాజ్ పేయి ప్రభుత్వం అణ్వాయుధాలను సమకూరిస్తే..370 ఆర్టికల్ ను రద్దు చేసి శ్యామా ప్రసాద్ ముఖర్జీ కలను నరేంద్రమోదీ నెరవేర్చారని మహనీయుడి ఆశయాలు, ఆకాంక్షలను అమలు చేయడమే ఆయనకు అందిస్తున్న ఘనమైన నివాళి

## బద్వేలు నియోజకవర్గంలో డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి సుడిగాలి పర్యటనలు
## పలువురు టిడిపి నాయకులను కలుస్తున్న సూర్యనారాయణ రెడ్డి



బద్వేలు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు బద్వేలు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జిగా సూర్యనారాయణ రెడ్డి పేరు దాదాపు ఖరారు కావడంతో అన్ని మండలాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులను కార్యకర్తలను కలుసుకుంటున్నారు బద్వేలు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మరింత బలంగా ఉండడం కోసం ఆయన ఈ పర్యటనలు మొదలుపెట్టారు అందులో భాగంగా ×పోరుమామిళ్ళలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యనమల సుధాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి బద్వేల్ నియోజకవర్గం,పోరుమామిళ్ళ పట్టణంలోని వారి నివాసంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ సర్పంచ్ యనమల సుధాకర్ ని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు తదితర అంశాలపై వారు సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలకు మరింత చేరువగా ఉంటూ పార్టీ ఆశయాలను బలోపేతం చేయడంతో పాటు సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడానికి సమన్వయంతో పనిచేయాలని అభిప్రాయపడ్డారు. అనంతరం పార్టీ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.ఇంకా పలువురు టిడిపి నాయకులు కలిశారు పార్టీ కోసం మరింత కష్టపడి ముందుకు పోతామని వచ్చే ఎన్నికల నాటికి పార్టీని బలోపేతం చేసి బద్వేలు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎవరు వేస్తామని సూర్యనారాయణ రెడ్డి వారిని కోరారు

## గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

### కల్తీ మద్యం విక్రయాలపై ప్రత్యేక నిఘా అవసరం
### ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఎక్సైజ్ శాఖ పనిచేయాలి
### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎక్సైజ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ ఎక్సైజ్ శాఖ సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ శ్రీనివాస్‌తో పాటు శాఖ సిబ్బంది హాజరయ్యారు. సమావేశంలో గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణా మరియు విక్రయాలపై కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. అలాగే కల్తీ మద్యం తయారీ, నిల్వలు, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు అక్రమ






కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు.ఎక్సైజ్ శాఖ విధులు నిర్వర్తించే సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా వ్యవహరించాలని, ప్రజల భద్రత మరియు ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.అక్రమ మాదకద్రవ్యాలు, కల్తీ మద్యం నిర్మూలనలో ఎక్సైజ్ శాఖ మరింత సమర్థవంతంగా పనిచేసి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు.

## న్యాయమూర్తుల నియామకంలో జోక్యం చేసుకోలేం: సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ, సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియామకానికి సంబంధించి హైకోర్టు, సుప్రీంకోర్టు కొలీజియంలు తీసుకునే నిర్ణయాల్లో న్యాయపరంగా జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కేవలం సీనియారిటీ ఉన్నంత మాత్రాన జడ్జిగా పదోన్నతి పొందడం హక్కుగా మారదని తేల్చిచెప్పింది. తనకంటే జూనియర్లకు హైకోర్టు న్యాయమూర్తులుగా పదోన్నతి కల్పించడాన్ని సవాలు చేస్తూ హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన ఓ జిల్లా ప్రిన్సిపల్ జడ్జి దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. సోమవారం విచారించిన ధర్మాసనం, కొలీజియం నిర్ణయాలపై విచారణ జరిపి కొత్త వివాదాలకు తాము తెరతీయదలచుకోలేదని వ్యాఖ్యానించింది. పిటిషనర్‌కు ఇంకా పదేళ్ల సర్వీసు ఉన్నందున ఓపిక పట్టాలని,భవిష్యత్తులో అవకాశం రావొచ్చని సూచించింది.

## నీటి లభ్యత ఉన్న రైతులు సన్న వడ్లను పండించాలి



సిద్దిపేట, జిల్లాలో ఎల్ నీనో ప్రభావం మొదలైందని నీటి లభ్యత ఉన్న రైతులు సన్న వడ్లను పండించాలని కలెక్టర్ కె. హైమావతి అన్నారుకలెక్టర్ మాట్లాడుతూ వర్ష బావ లోటు ఉన్న ప్రాంతాల్లో పప్పు దినుసులు, కూరగాయలు మాత్రమే వెయ్యాలని జిల్లా కలెక్టర్ కె హైమావతి జిల్లా రైతాంగానికి విజ్ఞప్తి చేశారు.మంగళవారం సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల రైతువేదికలో వ్యవసాయ శాఖ వారు నిర్వహించిన విత్తన మేళ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముందుగా రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా అన్ని రైతు వేదికలలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి రాష్ట్ర రైతాంగానికి నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేయాలని ఉద్దేశంతో రాష్ట్ర మొత్తంలో అన్ని రైతు వేదికలలో సబ్సిడీతో జూన్ నేటి నుండి జూన్ 30 వరకు విత్తనాల పంపిణీ చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.భారత వాతావరణశాఖ ఎల్ నీనో ప్రభావం మొదలైందని హెచ్చరించడం జరిగిందని దీని వలన వర్షాభావ పరిస్థితులు ఉంటాయని అనుకూలమైన వర్షాలు ఉండవని ఎక్కువ శాతం రైతులు వరి పండిస్తున్నారని దీనికి సక్రమమైన సమయంలో వర్షాలు లేకపోవడం వలన పంట ఎండిపోయి దిగుబడి తగ్గుతుందని కాబట్టి వ్యవసాయ శాస్త్రవేత్తలు కొన్ని రకాల విత్తనాలను ఎంపిక చేస్తారని నీటి పారుదల ఎక్కువ ఉన్న రైతులు సన్న వరి పండించాలని ఏడు రకాల సన్నవడ్ల విత్తనాలను వేసుకోవాలని సూచన చేయడం జరిగింది. వర్షా భావ పరిస్థితిలో ఉన్న ప్రాంతాల్లో పప్పు దినుసులు, నూనె గింజలు, కంది, మినుము, పెసర, మిల్లెట్స్, కూరగాయలు ఇలాంటివి అన్ని కూడా పండించాలి తెలియజేయడం జరిగిందని తెలిపారు. వర్షాబావ పరిస్థితిలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటికీ కూడా నారుమడులు కూడా వేసుకోలే కాబట్టి మనకున్న వనరులను దృష్టిలో ఉంచుకొని వాతావరణం అనుకూలించే పంటలను పండించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మేలు చేయడం కోసం అన్ని రైతువేదిక లో విత్తనాలు కొనుగోలు చేయడం జరుగుతుందని విత్తన మేళ ఈరోజు నుండి 30వ తారీకు వరకు కొనసాగుతుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.క్లస్టర్ పరిధిలోని రైతు చిన్ని శ్రీనివాస్ రెడ్డి 10 ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో పూర్తి సంప్రదాయబద్ధంగా ఏలాంటి రసాయనాలు వాడకుండా పండిస్తున్న అరటి, పొప్పాయి, కోకో, మునగ తోటలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వ్యవసాయ క్షేత్రంలో కలియ తిరిగారు. రసాయనాలు వాడకుండా ఎరువుల తయారీ విధానాన్ని, సూక్ష్మ నీటి సరఫరా గూర్చి రైతు వివరించారు. ఇలాగే సంప్రదాయబద్ధంగా చేస్తున్నందుకు అభినందిస్తూ జిల్లా రైతాంగానికి ఒక ఆదర్శంగా నిలవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఏఓ స్వరూప రాణి, ఏఈఓ మీరా, సర్పంచ్ లు అమ్ములు వెంకటయ్య, మౌనిక నరేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ సృజన సంపత్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కడిగిన ముత్యం అయినందునే వైయస్ జగన్ బయటే ఉన్నారు లోకేష్.

## వైయస్ జగన్ పై నీచ భాష వాడడానికి నానాజీ నీవెంత,నీ బ్రతుకెంత.

## తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం.

కడప వైయస్ జగన్ కడిగిన ముత్యం లాంటి స్వచ్ఛమైన వారైనందునే,ఎలాంటి తప్పులు చేయనందునే జైలుకు వెళ్లకుండా బయటే ఉన్నారని... ప్రతీకార రాజకీయాలు చేస్తే జగన్




బయట ఉండేవారు కాదని మంత్రి నారా లోకేష్ చింతామణి శ్రీరంగనీతులు చెప్పడం సిగ్గుచేటని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి, కమలాపురం నియోజకవర్గం పరిశీలకుడు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.కడప నగరంలోని వైఎస్ఆర్సిపి జిల్లా కార్యాలయంలో మంగళవారం రెడ్యం విలేకరులతో మాట్లాడుతూ లోకేష్ ప్రతీకార రాజకీయాలు చేయలేదంటూ తనకు తానే సర్టిఫికెట్ ఇచ్చుకోవడం తనను తానే పొగుడుకున్నట్లు ఉందని ఆయన ఎద్దేవా చేశారు. మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్ స్వగృహాలపై టీడీపీ,కూటమి నేతలు దాడులు చేసి,వాహనాలను ధ్వంసం చేసి,ఇల్లు తగలబెట్టి, పెట్రోలు బాంబులు వేసి తిరిగి అంబటి, జోగి పైనే కేసులు పెట్టి జైల్లోకి పంపడం...లేని మద్యం స్కామ్ ను సృష్టించి వైఎస్ఆర్సిపి అతి ముఖ్య నేతలను, వైయస్ జగన్ ఆప్తులను చివరకు అధికారులను సైతం అక్రమ కేసులు పెట్టించడం,విచారణ పేరుతో వేధించడం, జైల్లోకి పంపడం ప్రతికార రాజకీయాలు కాదా? లోకేష్ అంటూ ఆయన సూటిగా ప్రశ్నించారు.రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో వైఎస్ఆర్సిపి నేతలను వేధించడం,జైల్లోకి పంపడం, దాడులు చేయడం,హత్యలు చేయించడమే పనిగా పెట్టుకున్న లోకేష్ తాను సచ్చీలుడనని నిస్సిగ్గుగా చెప్పుకోవడం సిగ్గుచేటని ఆయన ఎద్దేవా చేశారు. వైయస్ జగన్ భారతదేశంలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన నేతల్లో ఒకరిని,టి.డి.పి, జనసేన,బిజెపి పార్టీలన్నీ ఒక్కటై మూకుమ్మడిగా పోటీ చేసినా,అమలు కాని హామీలు ఇచ్చినా,ఎన్నికల్లో జగన్ పై గ్లోబల్స్ కు మించి విషం చిమ్మినా 40శాతం ఓట్లు సాధించిన దమ్మున్నోడు జగన్ కాదా? అని ఆయన ప్రశ్నించారు.అలాంటి ప్రజాదరణ కలిగిన నేత వైయస్ జగన్ పై కాకినాడ రూరల్ జనసేన ఎమ్మెల్యే పంతం నానాజీ దిగజారుడు,నీచ భాష మాట్లాడడం సిగ్గుచేటని.. జగన్ ను విమర్శించడానికి నానాజీ నీవెంత,నీ బ్రతుకెంత అని ఆయన మండిపడ్డారు.తక్షణం వైయస్ జగన్ కు నానాజీ బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కూటమి ఎమ్మెల్యేల అరాచకాలు నీచంగా తయారయ్యాయని ఏమి మాట్లాడుతున్నారో అర్థం కాని పరిస్థితికి చేరారని ఆయన నిశితంగా విమర్శించారు. సాయి కృష్ణ లాకప్ డెత్ పై, క్రాంతి బలన్మరణం పై ప్రజల్లో పెరుగుతున్న ఆగ్రహ జ్వాలలను దారి మళ్లించేందుకు కూటమినేతలు కుట్రలు చేస్తున్నారని,అందులో భాగంగానే జగన్ పై నానాజీ నీచ భాషతో దుర్భసలాడారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా కూటమినేతలు నీచ రాజకీయాలు మానుకోకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని రెడ్యం తీవ్రంగా హెచ్చరించారు.

# ఈస్ట్ మారేడ్‌పల్లి ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ ఇనిస్టిట్యూట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మంగళవారం ఈస్ట్ మారేడ్‌పల్లిలోని ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ ఇనిస్టిట్యూట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన తరగతి గదులు, ల్యాబ్‌లను పరిశీలించి అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడారు.కళాశాల ప్రిన్సిపాల్ సతీష్ కుమార్, ఇతర అధ్యాపకులు ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలు తీసుకువచ్చారు. కళాశాలకు ఒక బోర్‌వెల్ ఏర్పాటు చేయాలని, ప్రహరీ గోడ ఎత్తు పెంచాలని,అంతర్గత రహదారులు వేయాలని, కళాశాల సుందరీకరణకు నిధులు కేటాయించాలని వినతిపత్రం అందజేశారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నారని, ఎన్ని నిధులైనా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని, ఆ స్ఫూర్తితో ఈ కళాశాలకు కావాల్సిన మౌలిక వసతులన్నీ ప్రాధాన్యత క్రమంలో కల్పిస్తానని సిబ్బందికి, విద్యార్థులకు హామీ ఇచ్చారు. మన పిల్లలకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందించి, వారిని రేపటి అద్భుతమైన ఇంజనీర్లుగా తీర్చిదిద్దాలని, మీ కృషికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని చెప్పారు.విద్యార్థులు కష్టపడి చదవాలని, మీ వెనుక తెలంగాణ ప్రభుత్వం అండగా ఉందని, మీ భవిష్యత్తును బంగారుమయం చేయడమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సతీష్ కుమార్, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బురద రోడ్డే దిక్కు.. గోపాలపురం రోడ్డు అధ్వానం




గోకవరం గోపాలపురం గ్రామానికి వెళ్లే రహదారి పరిస్థితి రోజురోజుకు దిగజారుతోంది. ఏళ్లుగా మరమ్మతులు లేక రోడ్డు అంతా గుంతలమయమైంది. వర్షం పడితే చాలు రోడ్డు మొత్తం బురదతో నిండిపోయి చెరువులా మారుతోంది. 23-06-2026న తీసిన ఫోటోలో రోడ్డుపై నిలిచిన నీరు, పెద్ద గుంతలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ద్విచక్ర వాహనాలు జారిపడటం, ఆటోలు బురదలో కూరుకుపోవడం మామూలైంది.అవస్థలు పడుతున్న ప్రజలుబడికి వెళ్లే పిల్లలు బురదలో పడుతూ వెళ్తున్నారు. రైతులు పండించిన పంటను మార్కెట్‌కు తరలించలేక ఇబ్బందులు పడుతున్నారు. గర్భిణులు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు ఆస్పత్రికి వెళ్లాలన్నా ఈ బురద రోడ్డే దిక్కు.అధికారులు స్పందించాలిఇప్పటికే పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతులు ఇచ్చామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే స్పందించి గోపాలపురం రోడ్డుకు కొత్త బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. లేకుంటే రోడ్డుపై ధర్నా చేస్తామని హెచ్చరిస్తున్నారు.ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ సమస్యపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# ఆర్టీసీ అస్తిత్వాన్ని దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదు

## ఆర్టీసీ జేఏసీ చేస్తున్న ఉద్యమానికి సంపూర్ణ మద్దతు



## వైఎస్ షర్మిలా రెడ్డి

విజయవాడ చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడల్లా ఆర్టీసీకి ముప్పే. సంస్థను అమ్మేయాలని చూసే కుట్రలే. ప్రజా రవాణాను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కుతంత్రాలే అని ఏపీసీసీ ఛీఫ్ షర్మిలా రెడ్డి మండిపడ్డారు. - నాడు అద్దె బస్సుల విధానం నుంచి నేడు ఈ బస్ ఎంట్రీ వరకు . సంస్థను ప్రైవేటీకరణ చేసేలా చంద్రబాబు గారు చేయని ప్రయత్నాలు లేవు. పేదవాడి రవాణా వ్యవస్థను అమ్మేవిధంగా కూటమి ప్రభుత్వ సైలెంట్ కిల్లింగ్ పాలసీలను . ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామనిఅన్నారు.

ఆర్టీసీ అస్తిత్వాన్ని దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదు. ఆర్టీసీ జేఏసీ చేస్తున్న ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాం. వాయు కాలుష్యం పేరిట ఆర్టీసీ ని సమాధి చేయొద్దు. సంస్థను అద్దెబస్సులకు అడ్డాగా మార్చొద్దు. అడ్వాన్స్ టెక్నాలజీతో ఉన్న ఎలక్ట్రికల్ బస్సులు ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం కాదు. సంస్థనే నేరుగా కొనుగోలు చేయాలి. ఈ బస్ లను ఆర్టీసీ యాజమాన్యం సొంతగా నిర్వహించాలని అన్నారు.

ఆర్టీసీ లో ఖాళీగా ఉన్న 10 వేల పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. సంస్థ విలువైన స్థలాలను లీజుకి ఇచ్చే కుట్రలను నిలిపివేయాలి. ఉద్యోగుల వేతన సవరణకు సంబంధించిన ఆర్థిక అంశాలను వెంటనే పరిష్కరించాలని అన్నారు.

# కొండగట్టులో టికెట్ కౌంటర్ నిర్వహణ వివాదం

జగిత్యాల కొండగట్టు అంజన్న ఆలయంలో టికెట్ కౌంటర్ నిర్వహణపై వివాదం రేగింది. ఆలయ ఈఓ వ్యక్తిగత డ్రైవర్గా పనిచేస్తున్న వ్యక్తి టికెట్ కౌంటర్ వద్ద విధులు నిర్వహిస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

వీడియోలో సదరు వ్యక్తి “ఈఓ సార్ చెప్పడంతో టికెట్లు అమ్ముతున్నాను” అని చెప్పినట్లు వినిపిస్తోంది. దీంతో ఆలయ ఆదాయానికి సంబంధించిన నగదు లావాదేవీల బాధ్యతలను ప్రైవేట్ వ్యక్తికి ఎలా అప్పగించారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రతిరోజూ వేలాది రూపాయల ఆదాయం వచ్చే కౌంటర్ వద్ద ప్రైవేట్ వ్యక్తి విధులు నిర్వహించడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై అధికారులు స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు.

# అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవం

## క్రీడాకారులు, క్రీడాభిమానులకు సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు

హైదరాబాద్ ప్రపంచంలోనే అతి పెద్ద క్రీడా మహోత్సవమైన ఒలింపిక్స్కు ప్రతీకగా నిర్వహించే అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవం సందర్భంగా క్రీడాకారులు, క్రీడాభిమానులకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ దినోత్సవాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రపంచ వ్యాప్తంగా క్రీడాకారుల మధ్య ఐక్యత, శాంతి, సౌభ్రాతృత్వ భావాలను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.

క్రీడా నైపుణ్యాలను ప్రోత్సహించడంతో పాటు ఈ దినోత్సవం సందర్భంగా లింగ, వయసు, సామర్థ్యాల పరంగా ఎలాంటి వివక్ష లేకుండా క్రీడా రంగంలో సమాన అవకాశాలు కల్పించే వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

కృషి, పట్టుదల, క్రమశిక్షణ, ఐక్యత, శాంతికి ప్రతీకగా నిలుస్తున్న ఈరోజున క్రీడాకారులు తమ లక్ష్యాల సాధన కోసం నిరంతరం శ్రమిస్తూ ముందుకు సాగాలని సూచించారు. అలుపెరగని ప్రయత్నమే నిజమైన విజయానికి నాంది పలుకుతుందని, క్రీడారంగంలో ఎదురయ్యే ప్రతి సవాలును ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో అధిగమిస్తూ, ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేయడానికి అంతర్జాతీయ ఒలింపిక్స్ దినోత్సవం ప్రేరణగా నిలవాలని ఆకాంక్షించారు.

## ఈనెల 25న తుంగభద్ర డ్యామ్ నూతన గేట్ల ప్రారంభం.

కర్నూలు తుంగభద్ర డ్యామ్ నూతన గేట్లు ఈ నెల 25 న ప్రారంభం కానున్నాయి.ఈ కార్యక్రమానికి ఏపీ, తెలంగాణ, కర్ణాటక ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి, డికె శివకుమార్ హాజరుకానున్నారు. డ్యామ్ పాత గేట్లు తొలగించి అధికారులు ఇటీవలే కొత్తగేట్లు అమర్చారు. డ్యామ్ 19వ గేటు రెండేళ్ల క్రితం నీటి ప్రవాహా నికి కొట్టుకుపోయింది. నిపుణుల సూచనలతో మొత్తం 33 గేట్లు, చైన్లు తొలగించారు. తుంగభద్ర డ్యామ్ కు కొత్తగేట్ల ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వం నిధులిచ్చింది.

# క్రైమ్ కంట్రోల్, రికార్డుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

## జాతీయ రహదారి 44 పై ట్రాఫిక్ సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి

## రాజాపూర్ పోలీస్ స్టేషన్ను వార్షిక తనిఖీ నిర్వహించిన జిల్లా ఎస్పీ డి.జానకి




మహబూబ్ నగర్ వార్షిక తనిఖీలలో భాగంగా మహబూబ్నగర్ జిల్లా రాజాపూర్ పోలీస్ స్టేషన్ను జిల్లా ఎస్పీ డి.జానకి, తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను, స్టేషన్ నిర్వహణను, రికార్డుల నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు.
ముఖ్యంగా పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదవుతున్న క్రైమ్ వివరాలు, పెండింగ్ కేసులు, రౌడీ షీట్లు, సస్పెక్ట్ షీట్లు, బైండోవర్ కేసుల పురోగతి గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నేరాల నియంత్రణలో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి, నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తులపై నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు. అలాగే పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా విని చట్టబద్ధంగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి వ్యక్తికి పోలీసులపై నమ్మకం పెరిగేలా సేవలు అందించాలని సూచించారు.

స్టేషన్ పరిసర ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, అన్ని రికార్డులు ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా పనిచేయాలని సూచించారు.

అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా సమావేశమై వారి శాఖాపరమైన అవసరాలు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. విధుల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే నేరుగా జిల్లా ఎస్పీ కార్యాలయానికి వచ్చి తమ సమస్యలను తెలియజేయవచ్చని తెలిపారు.

అలాగే పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులు, ఫిర్యాదుదారులను సక్రమంగా రిసీవ్ చేసుకుని మర్యాదపూర్వకంగా మాట్లాడాలని, వారి సమస్యలను పూర్తిగా విని చట్టపరంగా తక్షణ చర్యలు తీసుకుని త్వరితగతిన పరిష్కరించేలా



పనిచేయాలని సూచించారు. ప్రజల్లో పోలీస్ శాఖపై మరింత విశ్వాసం పెరిగేలా సేవాభావంతో విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.

స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఇన్స్పెక్టర్/ఎస్హెచ్వో) స్టేషన్ పరిధిలో జరిగే ప్రతి అంశంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, సిబ్బందితో సమన్వయం పెంచుకొని సమర్థవంతమైన పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జడ్చర్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేష్, రాజాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం



**ఏటూరునాగారం: డివిజన్ ప్రజాబలం ప్రతినిధి జూన్ 23** ఏటూరు నాగారం మండల కేంద్రంలోని 5వ వార్డుకు చెందిన అంబటి విరేశం ఇటీవల అనారోగ్యంతో మతి చెందగా ఆయన కుటుంబానికి 5వ వార్డు సభ్యుడు కొండాయి చిన్ని ఆధ్వర్యంలో 5వ వార్డుకు చెందిన యూత్ సభ్యులు రూ. 7వేలరూపాయలు బాధిత కుటుంబానికి మంగళవారం అందజేశారు. కుటుంబానికి యూత్ సభ్యులు అండగా ఉంటామన్నారు . కార్యక్రమంలో అలువాల శ్రీనివాస్, బాల్య ప్రసాద్, దాసరి రమేష్, బొల్లె మల్లేష్, బాల్య రాజేష్, అలువాల పద్విరాజ్, సిసింద్రి, వెలకంటి శ్రీనివాస్, రాజ్‌కుమార్, చంద్రబాబు, జాడి హరిబాబు, గడదాసు శివ, తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం రాత్రి కురిసిన వర్షానికి తెగిన కొండాయి రోడ్డు.. ఐదు గ్రామాల రాకపోకలు బంద్

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 23 ఏటూరునాగారం**ఏటూరు నాగారం మండల కేంద్రంలోని కొండాయి-మల్యాల గ్రామాల మధ్య జంపన్న వాగుపై నిర్మించిన తాత్కాలిక రోడ్డు వరద ఉధ్ధృతికి కొట్టుకుపోయింది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో వాగులో నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరగడంతో రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నట్లు స్థానికులు తెలిపారు. దీంతో మల్యాల, కొండాయి, గోవిందరాజు కాలనీ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అత్యవసర పనుల కోసం వెళ్లాల్సిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



ముందు చూపు లేని పనులు లక్షల రూపాయల నీటి పాలు పేపర్ కు మాత్రమే పరిమితమవుతున్న పనులు సాక్ష్యం లేని పనులు కోశీడాయి ఊరటం దొడ్ల మధ్యలో జంపన్న వాగుపై నిర్మించిన2023 లో బ్రిడ్జి నీటి ప్రవాహాన్ని కొట్టుకపోవడంతో యుద్ధ ప్రాతిపదికన మంత్ర సీతక్క బ్రిడ్జి పనులు చేపడుతూనే గ్రామస్తులకు రాకపోకలకు ఇబ్బంది కలగకుండా 60 లక్షల రూపాయలతో వాగుపై రవాణా మార్గాన్ని ఏర్పాటు చేశారు దీనితో సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఒక్కసారిగా నీరు వాగులోకి చేరడంతో తాత్కాలికంగా నిర్మించిన రోడ్డు నీటి ప్రవాహానికి కొట్టుకొని పోయింది దీనితో ఆయా ఐదు గ్రామాల రాకపోకలు నిలిచిపోయాయి సంబంధిత గ్రామస్తులు వెంటనే బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి చేసి గ్రామస్తులకు రవాణా మార్గాన్ని ఏర్పాటు చేయాలని మంత్రి సీతక్క గారిని గ్రామస్తులు కోరారు

## ఆధార్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలి

### పిల్లల ఆధార్ నమోదు, బయోమెట్రిక్ అప్‌డేట్లను వేగవంతం చేయాలి

### :: జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జాన్ 23** కలెక్టరేట్‌మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించి, ఆధార్ సేవల పురోగతి, చిన్నారుల ఆధార్ నమోదు, విద్యార్థుల బయోమెట్రిక్ అప్‌డేట్ ఆధార్ వెరిఫికేషన్ పెండింగ్ అంశాలపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల పిల్లల ఆధార్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని, ఆసుపత్రుల్లో వ్యాక్సినేషన్ సమయంలోనే ఆధార్ నమోదు జరిగేలా అవగాహన కల్పించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మహిళా శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్య శాఖ, పోస్టల్ శాఖల సమన్వయంతో ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని ఆదేశించారు.









5 నుండి 17 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు బయోమెట్రిక్ అప్‌డేట్ ఉచితంగా అందుబాటులో ఉన్నందున ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అప్‌డేట్ ప్రక్రియను పూర్తి చేయాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు.

18 సంవత్సరాలు పైబడిన వారి ఆధార్ నమోదు వెరిఫికేషన్ పెండింగ్ కేసులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, జిల్లాలో ఉన్న ఆధార్ నమోదు కేంద్రాలు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్యా ప్రవేశ పరీక్షలు, ఇతర సేవల సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా ప్రజలు తమ ఆధార్ నమోదు, అప్‌డేట్ ప్రక్రియలను ముందుగానే పూర్తి చేసుకునేలా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో డీఆర్వో రవికుమార్, డీఎస్పీ కిషోర్, యూఐడీఏఐ హైదరాబాద్ ఆర్వో శ్రావణ్,ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్,డీడబ్ల్యూఓ, డీఈఓ, డీఎంహెచ్‌వో, ఎల్‌డీఎం, పోస్టల్ సూపరింటెండెంట్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈసారి ఈ 7 రకాల సన్నాలకే ప్రభుత్వ బోనస్

### విత్తన మేళా లో పాల్గొన్న ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు , ఏటూరునాగారం డివిజన్ ఆత్మ చైర్మన్ కర్ల అరుణ .

మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు సూచనలమేరకు.

విత్తనాలు కొనే ముందు ఓసారి చూసుకోండి - వీటికి మాత్రమే బోనస్ ఇవ్వాలని ప్రభుత్వ యోచన

రాష్ట్రంలో ఏటా రైతులు 33 రకాలైన సన్న వరి సాగు చేసేవారు వీటిల్లో కొన్ని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలు సేకరిస్తుండగా, మిగతావి ప్రైవేట్ మిల్లర్లు కొంటున్నారు

రైస్ మిల్లర్లు అన్నదాతలను ఇబ్బందులు పెడుతున్నారు







కొంతమంది రైస్ మిల్లర్లు మీరు పండించిన ధాన్యం రకం కొనలేమని చేతులెత్తేస్తున్నారు

మరి కొంతమంది 40 కేజీల బస్తాకు రెండు నుంచి 4 కేజీల తరుగును తీస్తున్నారు

వీటిని గుర్తించిన ప్రభుత్వం ఏడు రకాల సన్నాలనే పండించాలని రైతులకు సూచిస్తుంది

రైతు వేదికల్లో ఈ నెల 23 నుంచి విత్తన మేళాలను నిర్వహించి, వాటి ప్రయోజనాలపై అన్నదాతలకు విస్తృత ప్రచారం కల్పించాలని నిర్ణయించింది

వీటికి మాత్రమే కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరకు (ఎంఎస్పీ) అదనంగా రూ.500 బోనస్ ను చెల్లించాలని భావిస్తుందని అన్నారు

ఆ 7 రకాలు ఇవే :

1. తెలంగాణ సోనా రకం (ఆర్ఎన్ఆర్ 15048) : పంటకాలం వ్యవధి 120 నుంచి 125 రోజులు ఉంటుంది, ఇవి బ్లాస్ట్ వ్యవధిని తట్టుకోగలిగే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి, హెడ్ రైస్ రికవరీ 67 శాతంపైనే ఉంటుందని అధికారులు చెబుతున్నారు
2. సాంబా మసూరి రకం (బిపిటి -5204) : ఈ పంట కాలపరిమితి 145 నుంచి 150 రోజులు ఉంటుంది, సుగంధ బరితమైన ధాన్యం గింజ, ఎగుమతులకు అనుకూలంగా ఉంటుంది
3. (కే ఎన్ ఎం1638) : కేఎన్ఎం పంట కాలపరిమితి 125 నుంచి 130 రోజులు ఉంటుంది, వ్యాధులను తట్టుకొనగలిగే శక్తి ఉంటుంది
4. (హెచ్ఎంటి ) సోనా: ఈ పంట కాలపరిమితి 135 నుంచి 145 రోజులు ఉంటుంది, సూపర్ ఫైన్ రకం తెల్లని గింజ, అద్భుతమైన రుచి, మార్కెట్‌లో ఈ రకం ధాన్యానికి మంచి డిమాండ్ ఉంది
5. జై శ్రీరాం : ఈ రకం పంట కాలపరిమితి 125 నుంచి 130 రోజులు, అధిక దిగుబడినిస్తుంది, వర్షాకాలం, యాసంగి సీజన్ లో సాగుకు అనుకూలం
6. (వీజీఎల్ -44) : వీజీఎల్ పంట కాలవ్యవధి 130 నుంచి 145 రోజులు ఉంటుంది, స్థిరమైన దిగుబడి, అన్నిరకాల నేలలకు అనుకూలం
7. (కే ఎన్ ఎం 7715) : ఈ పంట కాలపరిమితి 125 నుంచి 130 రోజులు, సూపర్ ఫైన్ రకం, మార్కెట్‌లో వీటికి మంచి డిమాండ్ ఉంది, సాగులోనూ స్థిరత్వం ఉంటుంది

సన్నాలకే పెద్దపీట..

ఎల్‌నినో నేపథ్యంలో క్రయవిక్రయాలు, ఎగుమతులు, వినియోగ అవసరాల నిమిత్తం తెలంగాణ రాష్ట్రంలో వరి సాగులో సన్నాలకే పెద్దపీట వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది

పంట కాలం ముగిసేంత వరకు బిల్లును భద్రపరచుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏవో వేణుగోపాల్, ఏ ఈ ఓ రవికుమార్ ,తెలంగాణ స్టేట్ ఆర్టిఏ డైరెక్టర్ వసంత శ్రీనివాస్,ఆగ్రోస్ ఏజెన్సీ డీలర్ అనిల్,కర్ల తరుణ్, సునరికని శ్రీను రైతులు తదితరులు పాల్గొన్నారు...

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలి.

### విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

### :: జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 23 వెంకటాపూర్**మంగళవారం వెంకటాపురం మండలంలోని జవహర్‌నగర్ మోడల్ స్కూల్‌ను జిల్లా కలెక్టర్ బోర్థడే హేమంత్ సహదేవరావు సందర్శించి పాఠశాల నిర్వహణ, విద్యా బోధన విధానాలను పరిశీలించారు.





ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్థడే హేమంత్ సహదేవరావు పాఠశాలలోని కెమిస్ట్రీ, బయాలజీ, ఇంగ్లీష్ ల్యాబ్‌లను పరిశీలించిన విద్యార్థులు ప్రయోగాత్మక విద్యపై అవగాహన పెంపొందించుకునేలా ల్యాబ్‌లను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు.లైబ్రరీని సందర్శించి, విద్యార్థుల్లో పఠనాసక్తి పెంపొందించేందుకు పుస్తక పఠనాన్ని ప్రోత్సహించాలని తెలిపారు.

ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ప్రణాళికాబద్ధంగా బోధన చేయాలని,విద్యార్థుల అభ్యాస సామర్థ్యాన్ని పెంపొందించేలా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఇంచార్జ్ అరుణ, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఏటీఎంకు వచ్చిన డబ్బులు మాయం

హైదరాబాద్ జూన్ 23, హైదరాబాద్‌లోని ఐఎస్ సదన్ ప్రాంతంలో పట్టపగలే భారీ చోరీ చోటుచేసుకుంది. ఏటీఎంలో నింపేందుకు తీసుకువచ్చిన సుమారు రూ.17 లక్షల నగదును దుండగులు అపహరించారు. ఈ ఘటన జరిగిన వెంటనే క్యాష్ వ్యాన్ డ్రైవర్ కూడా కనిపించకుండా పోవడంతో, ఇది తెలిసిన వారి పనేనని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు.ఓ క్యాష్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీకి చెందిన సిబ్బంది ఏటీఎంలో నగదు నింపేందుకు వ్యాన్‌లో అక్కడికి చేరుకున్నారు. సిబ్బంది ఏటీఎం కియోస్క్‌లోకి వెళ్లిన సమయంలో, ఇద్దరు దుండగులు బైక్‌పై వచ్చి వ్యాన్‌లో ఉన్న నగదు పెట్టెను ఎత్తుకెళ్లారు. ఈ ఘటన జరిగిన కొద్దిసేపటికే డ్రైవర్ కూడా పరారీ కావడంతో, అతడు దొంగలతో కుమ్మక్కై ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పరిసరాల్లోని సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

## ఆందోల్- జోగిపేట మున్సిపాలిటీలో పారిశుధ్య పనులకు ఆటంకం

### ఎక్కడి కక్కడే నిలిచి పోయిన పరిశుద్ధ వాహనాలు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 23 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** అందోల్–జోగిపేట,మున్సిపాలిటీలోని, చెత్త తరలింపు వాహనాలు తరచూ మరమతులకు గురై నిర్వహణ లేకపోవడంతో, మూలన పడుతున్నాయి, పాత వాహనాలకు మరుమతులు చేయకుండా మూలన పడేయడంతో, ప్రజాధనం వృధా అవడమే కాక,అందోల్ –జోగిపేట, మున్సిపల్ వార్డులో పారిశుద్ధ పనులకు ఆటకం కలుగుతుంది, అందోల్ జోగిపేట మున్సిపాలిటీలో 20, వార్డులు ఉన్నాయి, ఈ 20,వార్డులో ఉన్న



చెత్తచెదారని తరలించేందుకు, పారిశుద్ధ వాహనాల కొరత వెంటాడుతుంది, పారిశుధ్య నిర్వహణ కోసం గత పాలకవర్గంతో పాటు అధికారులు, కౌన్సిల్లు, తీర్మానం చేసి,లక్షల రూపాయలు వెచ్చించి, గడిచిన 8 సంవత్సరాలలో 12,వాహనాలు, గత మూడేళ్ల క్రితం 4, వాహనాలతో కలిపి మొత్తం 16 పారిశుద్ధ వాహనాలను కొనుగోలు చేశారు, గత కొన్ని సంవత్సరాలుగా పారిశుద్ధ నిర్వహణ సజావుగా సాగినప్పటికీ, అధికారుల పర్యవేక్షణ, డ్రైవర్ల కొరత, వాహనాల మరమ్మత్తుల నిధుల లేమితో, వాహనాలు చెత్తకుప్పలోకి చేరి, వానకు తడుస్తూ ఎండకు ఎండుతూ, మున్సిపల్ కార్యాలయంలో ముందు ఉన్న సమీకృత మార్కెట్ సముదాయంలో దర్శనమిస్తున్నాయి, ఉన్న 16 వాహనాల్లో ఆరు పారిశుద్ధ వాహనాలు పూర్తిగా నిరుపయోగంగా మారాయి, మరో నాలుగు వాహనాలు మరమతులకు నోచుకోని పరిస్థితి నెలకొంది, మున్సిపల్ శాఖ అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లేకపోవడంతోనే, వాహనాలు సకాలంలో సర్వీసింగ్లు ఆయిల్ మార్పులు చేయకపోవడం, సరైన నిర్వహణ మరమ్మతులు నిర్వహించకుండా అలసత్వం ప్రదర్శించడంతో వాహనాలకు, ఈ పరిస్థితి దాపురించిందని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు, కొనుగోలు చేసిన వాహనాల గడువు పరిమితి ముగియక ముందే, నిరుపయోగంగా మారుతున్నాయి, దీంతో వానకు తడుస్తూ ఎండకు ఎండుతూ, తుప్పు పడుతున్నాయి, ఆందోల్– జోగిపేట, మున్సిపల్ పరిధిలో ఉన్న 20 వార్డుల్లో ప్రస్తుతం చెత్త సేకరణకు 6, వాహనాలే అందుబాటులో ఉన్నాయి, దీంతో పారిశుద్ధ కార్మికుల పై పని భారం పడుతుంది, దీనికి తోడు ఆందోల్–జోగిపేట, మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ వాహనాలు నడిపేందుకు, డ్రైవర్ల కొరత తీవ్రంగా వేధిస్తోంది, డ్రైవింగ్ అనుభవం లేని పారిశుద్ధ కార్మికులే, వాహనాలు నడుపుతూ, చెత్తను సేకరిస్తున్నారు, అనేక మునిసిపాలిటీలో చెత్త సేకరణను, డ్రైవర్ల కొరతాను, అధిగమించేందుకు, మున్సిపల్ శాఖ ప్రైవేట్ కాంటాక్ట్, నిర్వకులపైనే మొగ్గు చూపుతున్నారు, కాకపోతే ఇక్కడ మున్సిపాలిటీలో డ్రైవర్ల కొరతాను అధిగమించేందుకు, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో డ్రైవర్లను, నియమించుకునేందుకు పాలకవర్గం సుముఖంగా ఉన్నట్లు సమాచారశీ, దీనిపై మున్సిపల్ కమిషనర్ తిరుపతి,వివరణ ఇచ్చారు, ఆందోల్– జోగిపేట, మున్సిపల్ పరిధిలోని, పారిశుద్ధ వాహనాల్లో, 6, వాహనాలు నిరుపయోగంగా ఉన్న మాట వాస్తవం అని, మరో 4, వాహనాల మరమ్మతులు చేయాల్సి ఉందన్నారు, ఈ నాలుగు వాహనాలకు మరమ్మతులు నిర్వహించి త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తామని, కమిషనర్ అన్నారు, వాహనాల నిర్వహణ ఖర్చులకోసం, 2026 –27,సంవత్సరంకు గాను, 10 లక్షల రూపాయల కౌన్సిల్ ఆమోదం తెలిపిందని, వివరించారు, వాహనాలు పరిమితికి మించి వాడడం , మరియు అనుభవం లేని డ్రైవర్లు నడపడం వల్ల మరమ్మత్తుల బారిన పడ్డాయి అని, కమిషనర్ తిరుపతి,వివరణ ఇచ్చారు, పై అధికారుల ఆదేశాలతో, పూర్తిస్థాయిలో, డ్యామేజ్ అయిన 6, వాహనాలకు వేలంపాట ద్వారా, స్క్రాప్ నిర్వహికులకు విక్రయిస్తామన్నారు, వేలంపాట ద్వారా వచ్చిన డబ్బులను, మున్సిపల్ శాఖ, అకౌంట్లో జమ చేస్తామని, కమిషనర్ తిరుపతి తెలిపారు,...

## సైబరాబాద్ మున్సిపల్ కమీషనర్ సృజన కు నేతాజీ నగర్ వాసులతో కలిసి వినతిపత్రం అందజేసిన బేరి రామ్ చందర్ యాదవ్



**శేరిలింగంపల్లి( ప్రజాబలం ప్రతినిధి నరేష్) జోన్ 23**సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన కు నేతాజీ నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలపై నేతాజీ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బేరీ రాశీచందర్ యాదవ్ మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ సోమవారం రోజు వినతి పత్రం అందజేశారు.

నల్లగండ్ల చెరువు నుండి 33 ఫీట్ల నాలా నిర్మాణం జరుగుతుందనీ, నేతాజీ నగర్ కాలనీలో పేద మధ్యతరగతి కుటుంబాలు జీవిస్తున్నారనీ తెలిపారు. నేతాజీ నగర్ రెండు రోడ్లు 33 ఫీట్ల నాలా వెడల్పు కార్యక్రమంలో భాగంగా రోడ్లు 33 ఫీట్లు నాలా వెడల్పులు రోడ్లు పోతున్నాయనీ, దాంతో కాలనీ ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది, కాబట్టి నాలా కొద్దిగా అటు జరుపుకొని నిర్మించాలని కోరారు. మరి కాలనీలో మురుగునీరు నిలబడి వాసన వెదజల్లుతోందనీ, దుర్వాసనతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు 33 ఫీట్ల నాలాకి ఈ ఔట్లెట్ ఇవ్వాల్సిందిగా కోరుతూ అండర్ గ్రౌండ్ డ్రైనింగ్ వేయాలన్నారు. కాలనీలోని ప్రధానమైన రోడ్డు సిసి రోడ్లు వేయాలని దాదాపు 3000 మంది పేద మధ్య తరగతి వాళ్ళు నివసిస్తున్నారు కాబట్టి చిన్నపిల్లలకు వృద్ధులకు పార్కు స్థలము లేదు కాబట్టి పార్కును అభివృద్ధి చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది కమిషనర్ గారు సానుకూలంగా స్పందిస్తూ పైన విషయాలపై కమిషనర్ గారు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది కమిషనర్ గారు సానుకూలన స్పందిస్తూ త్వరలోనే సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్,నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, ప్రసాద్, రాజు, గణేష్, మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

## కోటి మంది మహిళలను కోటేశ్వరులు చేస్తాం:పట్నం మహేందర్ రెడ్డి

### మల్కాజిగిరి కార్పొరేషన్ లో చీరల పంపిణీ



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జూన్ 23:** రాష్ట్రంలో ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి తపిస్తుందని ఇందులో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు.

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పర్యటించి

కాప్రా సర్కిల్ కుషాయిగూడ లోని లక్ష్మీ గార్డెన్ లో ఎంఎల్ సీ దయానంద్,

కమీషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, జోనల్ కమీషనర్ రాధికాగుప్త లతో కలిసి ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా పాల్గొన్నారు.




ఈ సందర్బంగా మహిళా సంఘాల టీ స్టాల్స్ ప్రారంభించారు.

అనంతరం మాట్లాడుతూ,మేడ్చల్, మల్కాజిగిరి, ఉప్పల్, ఎల్బీనగర్, సరూర్ నగర్ ప్రాంతాలకు చెందిన 5,62,421 మంది మహిళలకు చీరల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

ప్రభుత్వం అమలు పరుస్తున్న ఆరు గ్యారెంటీలలో మహిళ సాధికారిక కోసం ప్రాధాన్యతనిస్తుంది.

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ 4 నియోజకవర్గాలలో 5 లక్షల 62, 421 మంది మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నాం.

రేషన్ కార్డులు పంపిణీ లో, 200 యూనిట్ల విద్యుత్ ఉచిత సరఫరాలో మహిళలకే ప్రాధాన్యత ఇస్తున్నం అన్నారు.

వీరిలో 2,53,056 మంది ఎస్ హెచ్ జీ గ్రూపుల మహిళలు, అలాగే గ్రూపులలో లేని 3 లక్షల 13 వేల 539 మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తున్నాం అని వివరించారు.

కార్పొరేషన్ పరిధిలో 26,601 ఎస్ హెచ్ జీ గ్రూపుల కు చెందిన 2,66,010 మహిళలకు గత ఏడాది రూ. 576 బ్యాంకు లింకేజ్ రుణాలు మంజూరు చేయగా, ప్రస్తుత 2026–27 లో 31.53 కోట్ల బ్యాంకు రుణాలు అందిస్తున్నామని తెలిపారు.అలాగే మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7 ఆర్టిసి డిపోలలో గత మూడేళ్ల కాలంలో 4 కోట్ల 15 లక్షల మంది మహిళలకు ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణాలకు అవకాశాలు కల్పించగా ఇందుకు సంబంధించి 10 15 కోట్లను ప్రభుత్వం భరించిందని వెల్లడించారు.

డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, పరమేశ్వర్ రెడ్డి,

జాయింట్ జిల్లా కలెక్టర్ విజేందర్ రెడ్డి,అడీషనల్ కమీషనర్ రఘు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కమిషనరేట్ ఆర్మ్డ్ హెడ్‌క్వార్టర్స్‌ను సందర్శించిన సీపీ అంబర్ కిషోర్ ఝా



**పెద్దపల్లి/గోదావరిఖని, జూన్ 23, ప్రజాబలం:** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కమిషనరేట్ ఆర్మ్డ్ హెడ్‌క్వార్టర్స్‌ను సందర్శించారు. హెడ్‌క్వార్టర్స్, ఆర్ఐ కార్యాలయం, డాగ్ స్క్వాడ్ గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడి సిబ్బంది వివరాలు, విధుల నిర్వహణ,స్పెషల్ పార్టీ సిబ్బంది విధులు, ప్రతిరోజూ నిర్వహించే కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. హెడ్‌క్వార్టర్స్‌లోని ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ, కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా, సక్రమంగా నిర్వహించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.

## అభివృద్ధి పనులు పూర్తి చేయాలి : అదనపు కలెక్టర్ అరుణ శ్రీ



**పెద్దపల్లి/గోదావరిఖని, జూన్ 23, ప్రజాబలం:** అభివృద్ధి పనులు నాణ్యత తో సకాలంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణ శ్రీ కోరారు. నగరంలో వివిధ పథకాల కింద చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్ లతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనుల నాణ్యత విషయంలో రాజీ పడేది లేదన్నారు. క్షేత్ర స్థాయిలో పని పూర్తయిన తరువాత సైట్ క్లియర్ చేసి రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ప్రజల నుండి ఫిర్యాదులు వచ్చే అవకాశం లేకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలన్నారు. తగిన కారణం లేకుండా పనుల్లో జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్ లకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ ఎ ఇ తేజస్విని , మనోజ్ , అన్వేష్ , టెక్నికల్ ఆఫీసర్ సౌమ్య , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , పలువురు కాంట్రాక్టర్ లు పాల్గొన్నారు.

## యూరియా యాప్ నిరసన

హైదరాబాద్ జూన్ 23, మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఆయన నివాసానికి చేరుకున్న పోలీసులు.. ఆయనను ఇంటి నుంచి బయటకు రాకుండా గృహ నిర్బంధంలో ఉంచారు. వివరాల్లోకి వెళితే... 'యూరియా యాప్' వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ యాప్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ జిల్లా తాడ్వాయి మండలంలో ఒక భారీ రైతు ధర్నా చేపట్టాలని నిర్ణయించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జి సురేందర్ ఆధ్వర్యంలో వేలాది మంది రైతులు ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com